నవయుగ

ఆంధ్రయువజన ఫెడరేషన్ పక్ష పత్రిక

సంపుటి 2	1948 మే 5	సంచిక 5

వారు మన పూజ్యులు. యిప్పుడు రచయితలుమాట్లాడాలి, యెలుగెత్తి చాటాలి. ప్రపంచం నాలుగు చెరగులా, మానవత్వమున్న ప్రతి మనిషికీ వినపడేటట్లుగా మాట్లాడాలి. మైరావణుల నాలుకల్ని పీకి దూరంగా పారెయ్యాలి.

అమెరికా అంటే....?

★ ★

దూరాన్నుంచి చూసేవాళ్ళకి దూరపు కొండలు నున్నగా కన్పిస్తూన్నట్లుంటుంది అమెరికా. ఎంచేతనంటే మనం—విదేశీయులం—చూచేవీ, చదివేవీ వేలకొద్దీ అమ్ముడుపొయ్యే బజారుపత్రికల్లో వ్రాసే చవకబారు అమెరికను రచయితల రచనల అనువాదాలు కాదు. డ్రైజర్, సింక్లైర్‌ల్యూయీ, హెమింగ్వే, స్టెయిన్‌బెక్ అమెరికను రచయితలని అపోహ పడుతూంటాం. సినీమాల్లో ఛార్లీ ఛాప్లిన్‌ని చూస్తాం; బానిసల అస్థిపంజరాల మీద స్మశాననృత్యంచేస్తూ కొరడాలు ఝుళిపించేవాళ్ళని చూడలేం. అమెరికన్లు యెగుమతిచేసే ఆటోమబైల్స్‌నే చూస్తాం కాని, న్యూయార్కు వీథుల్లో తిరిగే 'డొక్కు'ల్ని చూడలేం.

అమెరికా అంతా తిరిగి వచ్చిం తర్వాత నేనువ్రాసిన వ్యాసాల్లో ఆ 'నవ్యప్రపంచం'లో వున్న చెడ్డతోపాటు మంచినిగూడా ప్రజల ముందశెయ్యాలని శాయశక్తులా ప్రయత్నించేశా. కానీ స్టాంటిన్ సిమొనోవ్ 'రష్యన్ ప్రశ్న', (The Russian Question) అనే నాటకం వ్రాశాడు. అందులోగూడా పత్రికాస్వాతంత్ర్యాన్ని భక్షించే అధికారుల్నందర్నీ వదిలిపెట్టి హారీస్మిత్ అనే మంచి వ్యక్తికి ప్రాధాన్యమిచ్చాడు సిమొనోవ్.

పచ్చటి పత్రికల్లోనూ, ప్రకటనల్లోనూ, హూయింగ్ గమ్ (నమిలేబంక) తోనూ, ప్రపంచాన్ని కప్పేస్తూ మోసంచేసే, 'పెద్దమనుష్యు'ల్ని, చూచీ చూడనట్లుగా వెళ్ళేందుకు కొంతప్రయత్నం చేయొచ్చు గానిఆ 'పెద్ద మనుష్యులే' బాంబులేసి ప్రపంచాన్నంతా భస్మీభూతం చేస్తామంటూంటే వినీ విన్నట్లుగా వుంటంకష్ట సాధ్యం కూడా కాని పని. ఇట్లాంటి పెద్ద మనుష్యుల పుట్టగా తయారైంది 'మన' అమెరికా. మైరావణుడిని చూచి సరస్వతీ దేవి నోరు మూసుకొన్నదంటూండే



ఈ మైరావణులు చాలా విచిత్రమైన మనుష్యులు. బైబిలంతా కంఠస్థంచేసి వప్పగిస్తారు. వ్యాపారం చేసేప్పుడు భగవంతుణ్ణి ప్రార్థిస్తారు. నీగ్రోల చర్మం వలిచేప్పుడు "నీపొరుగువాణ్ణి ప్రేమించు!" అని కేకలు పెడతారు. ఒక ప్రక్క సర్వనాశనంచేసే యుద్ధంకోసం పలవరిస్తూ తయారౌతూ, వుద్రేకపరుస్తూ, వుపన్యాసాలు దంచుతూ, మరో ప్రక్క ఆనాలుకతోనే "మానవత్వాన్ని" గురించి పెడబొబ్బలు పెడతారు. అన్యాయాన్నీ దుర్మార్గాన్నీ చూచి వాళ్లగుండెలు పగిలి పోతున్నయ్యేమో అనిపిస్తుంది! బల్గేరియన్ ప్రజా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్రచేసిన పెట్‌కోవ్ విషయం తెలియని వాళ్లెవ్వళ్లు? ఆ 'మహానుభావు'డికి బల్గేరియన్ కోర్టు శిక్షవిధిస్తే యీ 'జాలిగుండెలవాళ్లు' కళ్లనీళ్లు కార్చారు!

ఇరవై సంవత్సరాల క్రితం—అమెరికన్ న్యాయాధీశులు అమాయకులిద్దర్ని—శాకో, వాన్‌జట్టీ—వురితీశారు. మంచీచెడ్డా తెలిసిన ప్రపంచప్రజలంతా "అది అన్యాయం" అన్నారు. తమ వ్యతిరేకత తెలియజేశారు. కాని అప్పుడు అమెరికన్ యేమన్నాడో తెలుసా? "ఇది మాసొంతవిషయం" అన్నాడు! గడచిన సంవత్సరం 'జాక్సన్'లో ఒక నీగ్రోని వురితీశారు. అప్పుడు నేను అక్కడేవున్నా. ముద్దాయి తరఫున వకీలుతో శిక్ష విధించిన 'న్యాయాధీశు' డేమన్నాడో తెలుసా? "అతను నిరపరాధని మాకు తెలుసు. అయినా క్షమించేందుకు వీల్లేదు. అతను నేరస్థుడని, తెల్లవాళ్లుసాక్ష్యమిచ్చారు!" అన్నాడు.

అమెరికన్లు సొంతయిల్లు యెందుకు చక్కబెట్టుకోగూడదు? వాళ్లదేశంలో న్యాయాన్ని యెందుకని స్థాపించుకో గూడదు? కనీసం నెలకొక నీగ్రోనైనా నీచర్మం నల్లగావుంటమే నువ్వుచేసిన నేరం" అని వురితీస్తున్నారే! ఈ అమెరికను న్యాయస్థానాల్లో పేరుకున్న అన్యాయాన్ని ఖండిస్తూ బల్గేరియన్లు మాట్లాడితే, సెనేటర్లూ, కాంగ్రెసువాదులు యేమంటారు?

ఈ మధ్య హంగరీలో జరిగిన పార్లమెంటు యెన్నికల పట్ల అసమ్మతి తెలిపారు. అమెరికన్లు ఓటర్ల జాబితాల్లో వున్న ఫాసిస్టు పేర్లు కొట్టేస్తే వీళ్లతలలు కొట్టినట్లయిందట. ఈ పెద్దమనుష్యులే, దక్షిణ మెరికాలో ఓటర్లజాబితాల్లోనుంచి వేలకొద్దీ ప్రజల పేర్లు కొట్టేశారు. ఆ ప్రజలుచేసిన నేరమేమిటి? నీగ్రోలుగానూ, మ్యూలెట్టోస్ గానూ పుట్టడం!" ఓటింగు హక్కుని యిట్లా చిత్రవధ యెందుకు చేస్తున్నారు?" అని బుడాపెస్టుఅడిగితేయేం సమాధానమిస్తారు యీ పెద్దమనుష్యులు'?

యుగోస్లావులు మిహైలోవిచ్‌కి బదులు టిటోని యెన్నుకుంటే యీ అభివృద్ధి నిరోధకులు సహించలేరు. బెల్గ్రేడ్ ప్రజలు మాస్కో ప్రజల్ని ప్రేమించినా, మాస్కో ప్రజలు బెల్‌గ్రేడ్ ప్రజల్ని ప్రేమించినా— వీళ్లగుండెల్లో మంటలు లేస్తాయి. అంచేత యుగోస్లావియా మీదా, దాంతోపాటు సోవియటు యూనియన్ మీద బాంబులు వెయ్యాలంటారు యీ యుద్ధకాముకులు.

కవలపిల్లల్లా పెరిగిన మా సంస్కృతులూ యుద్ధకాలంనాటి మాసైనికుల సహకారమూ, స్నేహమూ మమ్మల్ని— సోవియటు యూనియన్నీ, యుగోస్లావియానీ-మిత్రుల్ని చేసాయి.



రచయిత:
ఇల్యా ఎహ్రెన్‌బర్గ్

ఎక్కడో దూరాన తప్పబుట్టిన అమెరికనుకీ చిలీలోని గొల్లవాళ్లకీ, 'వెనేజులా' లోని కార్మికులకీ ఆత్మీయత యెట్లాకలుగుతుంది? ఐనా వాషింగ్టన్ అనుమతిలేందే తుమ్మను గూడాతుమ్మరు లాటిన్ అమెరికా కాబినెటు మంత్రులు! మాకివన్నీచూస్తే కంపరం పుడుతుంది. ఐనా 'నికాగ్వా' మీదా, అమెరికా మీద బాంబులు వేద్దాంఅని సూచించేమనిషి ఒక్కడుగూడా కనిపించడు మాదేశంలో.

హాస్యం అంటే చెవులు కోసుకుంటారు అమెరికన్లు. 'అమెరికాకుఆల్బేనియాప్రమాదం' అనీ 'ఆల్బేనియా అమెరికాను బెదరిస్తోంది' అనీ వార్తాపత్రికల్లో చదివి నవ్వరెందుకని? ఆల్బేనియా జనసంఖ్య ఒక మిలియనుకంటే యెక్కువవుండదు. అమెరికాకీ ఆల్బేనియాకీ ఆరువేల మైళ్లకంటే తక్కువదూరం లేదు. 'మేం— గష్యా— మా యిరుగుపొరుగువాళ్ల విషయాల్లో జోక్యం కలగజేసుకుంటున్నా' మంటారు అమెరికన్లు. అసలురహస్య మేమిటంటే— ఇటలీలోనూ, నెదర్లాండ్సులోనూ గంతులేయగలుగుతున్నారు అమెరికనులు. వాళ్లపప్పులు బల్గేరియాలోనూ, రుమేనియాలోనూ వుడకటంలేదు.

ఈ అమెరికన్లున్నారే— వీళ్లు బ్రతకనేర్చిన వాళ్లు. అమెరికన్ జానపద సాహిత్యంలో ఒక గమ్మత్తైన కథవుంది. ఆకథానాయకుడు డేవిడ్ క్రాకెట్. [ఈ పేరున్నమనిషి నిజంగానే ఒకవంద సంవత్సరాలక్రితంపుట్టి పెరిగి చచ్చిపోయాడు. అతను కాంగ్రెసుమనిషి కూడాను] ఒకసారి అతను తుపాకిపేల్చాట్ట. ఆవొక్కదెబ్బకీ కొన్ని అడవిమృగాలూ, ఒక కొండజాతిమేకా, ఒక మెలికలుతిరిగేపామూ చచ్చి వూరుకున్నాయట. ఈసందర్భంలోనే ఆ మానవుడు 'పిల్లిమొగ్గ' వేసి, ఒక నదిలో పడి బైటికి తేలాట్ట. తేలేటప్పటికి అతని జేబుల్నిండా చేపలు పడ్డాయట. అమెరికన్లు యుద్ధంలోనుంచి డేవిడ్ క్రాకెట్ లాగా బయటపడ్డారు. ఒక్కదెబ్బతో ఆఫ్రికాలోనూ, గ్రీన్లాండ్ లోనూ, చైనాలోనూ స్థావరాలు సంపాదించారు. వాళ్లజేబుల్నిండా గ్రీసూ, టర్కీలు పడ్డాయి.

సామాన్య అమెరికను చదువుకున్నది సామాన్యపుచదువు. అంటే మంచీకాదు, చెడ్డా కాదు. అతనికి రాచకీయాలు బాగా తెలియవు. పదార్థ విజ్ఞాన శాస్త్రాన్నిగురించి కొద్దిగా తెలుసు. తనదేశచరిత్రలో కొంతా, భూగోళంలో మరికాస్తా చదువుకున్నాడు. పాత ప్రపంచమంతా 'అయోమయాలపుట్ట'గా కన్పిస్తుంది అతనికి.

నేనమెరికాలో వున్నప్పుడు జరిగిన ఒక విషయం చెబుతాను. ఒకవ్యక్తి మరో అతన్ని 'సోషలిస్ట్' అని పిలిచాడట. ఆ మరోమనిషి యీ ఒకవ్యక్తి తన్నవమానించాడని కోర్టులో

తరువాయి 15

మరెంతకాలం కొనసాగిస్తారు?

వ్యాసకర్త:

లావు బాలగంగాధరరావు

మన గణితశాస్త్రం క్రిందతరగతుల్లోనే లాభనష్టాల లెక్కలతో మొదలెడతారు. అంటే ప్రజల్ని దోచడమే ప్రధానమైన పెట్టుబడిదారీ సమాజానికి అవసరమైన గుమాస్తాలను తయారుచేయటమే నేటి విద్యావిధానంయొక్క పరమలక్ష్యం. ఇదే మనం విద్యావిషయకంగా అన్నిరంగాల్లోనూ చూడగలం. అంతేగాదు. మన బానిస విద్యాజ్ఞానం అయినా ఎంతమందికి అందుబాటు? భారతదేశంలో యీనాటికి చదువుకున్నవారు నూటికి 11 మంది అంటే— ఎంతమందికి అందుబాటో తెలుసు. నిర్బంధ ప్రాథమిక విద్య కావాలి అని నినాదాలు వల్లించారు కొందరు పెద్దలు. అయితే అలాంటి విద్య ఎప్పుడు ఎలా సాధ్యమౌతుందో సోవియట్ విద్యావిధానం, సోవియట్ బాలసాహిత్యం పరిశీలిద్దాం. ఈనాడు వున్నంతవరకైనా విద్యావిధానాన్ని గరిపే పాఠశాలలు ఎలా వున్నాయి? గడ్డిమొలచి పశువులబీడుగావుండతగిన పాఠశాలలు దగ్గరనుండి వున్నాయి. అందులో కావలసిన పరికరములు సున్న. అసలు పాఠాలు నేర్పే ఉపాధ్యాయులకు కడుపుమాడే జీతాలు. యింక మరికొన్ని కేంద్రాల్లో ఈనాడు గాంధీజీని పొట్టనపెట్టుకున్న మత్తోన్మాదుల శిక్షణా శిబిరాలుగానే వుంటున్నాయి.

ఇన్ని ముఖాలుగా కుళ్ళి నీసుగారిపోవుచున్న బానిసవిద్యావిధానాన్ని మనం నిర్మూలించాలి. స్వేచ్ఛ, శాంతి, అభ్యుదయములకు నిలయములయిన విద్యావిధానానికి మనం కృషిగావించాలి. అది ఎట్లా సాధ్యమో ఆచరణలో సోవియట్ ప్రపంచఅభ్యుదయశక్తులకు ఆశాజ్యోతిగా మార్గాన్ని చూపుతున్నది.

సోవియట్ ప్రభుత్వం బిడ్డ గర్భంలోవున్నప్పటినుండి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. గర్భిణీస్త్రీలకు జీతంమీద సెలవలు, పనిచేసే ఫ్యాక్టరీల ప్రక్కనే క్రెచీల నేర్పరచి భావిపౌరులైన బిడ్డలవిషయంఎంతో శ్రద్ధవహిస్తుంది. సోవియట్ పిల్లలకు ప్రత్యేక సాహిత్యం ఉత్పత్తి చేయబడుతూంది. విప్లవానికిపూర్వంఆ దేశంలో కూడా మనదేశంలో లాగానే వేలకొది కాపీలు మాత్రమేఖర్చయేవి పిల్లల పుస్తకాలు. కాని యీనాడో లక్షల్లో ప్రతులు ముద్రించాల్సిన అవసరం గల్గింది. విప్లవానికి పూర్వం నేడు మన దేశంలోలాగానే సోవియట్ లో చదువు అనేది భోగాల్ని అనుభవించే కొద్దిమందికే వుండేది. కాని నేటి సోవియట్ లో లక్షల ప్రతులు పట్టణాలు పల్లెటూళ్లలోనూ నివశించే బాలబాలికలు ఒకే రకంగా చదువుతున్నారు. 2000 సంవత్సరాల ప్రపంచ నాగరిక చరిత్రను, చక్కని కథలరూపాల్లో సోవియట్ రచయితలు బాలురకు అందిస్తున్నారు. తద్వారా బాలురలో నవచైతన్యం తొణికిసలాడేలా చేస్తున్నారు. నూతనోద్యమాన్ని నిర్మిస్తున్నారు. మైఖేల్ ఇలిన్ అనేప్రఖ్యాత రచయిత పిల్లలకు కథల్లో, గొప్ప శాస్త్ర పాఠాల్ని కూడా యివ్వగల నిపుణుడు. మానవుడు ప్రకృతిని జయించి గొప్పవాడెలా అయిందీ వివరిస్తూ బాలురకుఅర్థమయే విధంగా చక్కని గ్రంథాలు వ్రాశాడు. ఇలిన్. ఇక యుద్ధకాలంలో సోవియట్ రచయితలు బాలబాలికల్ని దేశరక్షణా బాధ్యతలకు వుత్తేజపరుస్తూ వ్రాసిన గ్రంథాలకు అంతులేదు. యుద్ధానంతర పునర్నిర్మాణ సమస్యల్ని ఎత్తిచూపుతూ గూడ అనేక వుత్తమ రచనలు బయలుదేరాయి—ఉదా:—ఈ ఒక్క సంవత్సరమే లెక్కకు చూస్తే (800 సంవత్సరపు మాస్కో పట్టణ వార్షికోత్సవ సమావేశం సందర్భంగా) యీ బాల సాహిత్య డిపార్టుమెంటు బాలురకు ప్రత్యేకంగా 300 రకాలు పుస్తకాలు-అచ్చువేసింది. 2 కోట్ల ప్రతుల దాకా ముద్రించబడినాయి.

సోవియట్ విద్యాలయాలు మన పురాణాల్లో వర్ణించే స్వర్గసీమలనవచ్చు. హెచ్చుతగ్గుల నేవిలేవు. మనదేశంనుండి చూడటానికి వెళ్లిన యాత్రీకుడు సోవియట్ స్కూల్లోకి వెళ్లి "నేను 10 మామిడికాయలు రు 10 కు కొని, 20 రూ అమ్మాను. ఎంతలాభంవస్తుంది? అనిప్రశ్నించాడట. దానికిసమాధానం 3 నెలల శిక్ష లాభంపస్తుందని చెప్పారు. లాభాలతో దోపిడీచేసుకునే మన దేశాలకు దోపిడీయెరుగని సోవియట్ కు తేడా మనం దానిలోగమనించవచ్చు. అదేవిధంగా యీనాడు సోవియట్ బాలబాలికలు నాటకాలు ఆడాలంటే అందులో దొంగపాత్ర ధరించడానికి బాలబాలికలు దొరకడంలేదట. సహజమైన దొంగలక్షణాలు సోవియట్ బాలురలో— ఎలా దొరుకుతాయి? బ్రాహ్మణుడు ముఖంలో పుట్టాడని, శూద్రుడు మరోచోట పుట్టాడని జాత్యహంకారాన్ని చాటే సాహిత్యం సోవియటులో దొరకదు. ఇలా శ్రద్ధవహించడంతో నేడు సోవియట్ లో (100%) నూటికి నూరు మంది ఆధునిక పద్ధతుల్లో చదువుకున్నవాళ్లు తయారయారు. నిరుద్యోగం అనేది అక్కడ లేనేలేదు. మనదేశంలో చదువే తక్కువ. ఉన్నదాంట్లోనే కావాల్సినంత నిరుద్యోగం.

పై ఆదర్శాలను తీసుకుని మనయువకులు నేర్చుకోవాల్సిదియేమిటి? మనం యీనాడు నేర్చుకుంటున్నది బానిసచదువు. జాతీయ విద్యావిధానం కావాలి అనిచెప్పిన పెద్దలు అధికారంలో వున్నారు. అలాంటి విద్యావిధానం కావాలంటే ముందుగా నేడున్న పాఠ్యపుస్తకాలన్నీ తగులబెట్టమని చెప్పాలి. వాటిస్థానే మన జాతీయోద్యమ చరిత్రల్ని చాటి మనసుఖసంపదల్తోతులతూగి శాంతితో కాలంగడిపే సమాజానికి బాటలువేసే పుస్తకాలు తయారు చేయమనాలి. భారతదేశంలో నిర్బంధ ప్రాథమిక వుచితవిద్యను ప్రవేశపెట్టమనాలి విద్యకు జీవితానికీ సంబంధంవుండేలా విద్యను నేర్పమనాలి, నిత్యజీవితంతో సంబంధం లేని విద్య, విద్యగాదని చాటాలి! ఆవిధంగా మనం యెలుగెత్తినాటి ముందుకు వచ్చినప్పుడే మనంనిజమైనవిద్యావిధానాన్ని యేర్పరుచుకోగలం. దానికి భిన్నంగా నేడు జరిగినట్టుగానే విద్యావిధానం, విద్యాలయాలు, వుపాధ్యాయులస్థితి సాగిపోతే, రెండువందల సంవత్సరాల బ్రిటిష్ బానిసత్వమునకు, నేటికీ తేడాయేమిటని ప్ర—

కత్తిరింపులు

★ వాకవుట్ ★

ఎ. ఐ. సి. సి. సమావేశం మొదటిరోజున పండిట్ జీ ఉపన్యాసం పూర్తి అవడంతో, రచయితలు, జర్నలిస్టులు, ప్రెస్ ఫొటోగ్రాఫర్లు, విలేఖరులును, అందరూ పెండాల్నుంచి వాకవుట్ ప్రదర్శించారు - పండిట్ నెహ్రూ, ప్రెసిడెంటు రాజేన్ బాబుల కళ్ళ ముందరే దాదాపాటిల్ ఆజ్ఞానువర్తులై పోలీసులు, కాంగ్రెసు వలంటీర్లు, దేశసేవకులు జరిపిన జులుముకు వ్యతిరేకంగా, నెరపిన అమానుష అవమానాలకు వ్యతిరేకంగా నిరసన తెలపటమే ఈ వాకవుట్.

గతసంవత్సరం, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఒక ప్రెస్ ఫొటోగ్రాఫరును మెడబెట్టి గెంటుతానంటే ఫొటోగ్రాఫర్లు, జర్నలిస్టులు మూగనోము వహించటాన్ని ఆధారంగా తీసికొని, ఈ సంవత్సరం, ఈ కాంగ్రెసు హిట్లర్లూ, వాళ్ల తొత్తులయిన పోలీసుహిమ్లర్లు వారి వక్రపరిణామాల పోలీసు రాజ్యంలో దాసోహం అని అనిపించాలనీ, కీలుబొమ్మలలా ఉపయోగించు కోవాలని, దుష్ప్రచారానికి కూడాఒడిగట్టిపనిచేయ నిశ్చయించుకొన్నారు.

జుహూ విమానాశ్రయంలో నెహ్రూ పండితుడు దిగేసరికి వారి కార్యక్రమం ప్రారంభించారు. నాయకుని చూడడానికి కూడ నోచుకోకుండా, ప్లేగుకు కారణభూతమైన ఎలుకలను తరిమినట్లు తరిమారు ప్రజలందరిని. పండిట్ జీకి స్వాగతమివ్వటానికి ఏర్పరచిన స్థలం ఆవరణనుంచి 'జన్మభూమి' (బొంబాయి పత్రిక) ప్రతినిధి భానుభాయి మెహతాను బలవంతాన ఎత్తి బయట పారవేశారు. ఇలాగే ఎంతోమంది జర్నలిస్టులకు, విలేఖరులకు, ప్రెస్ ఫొటోగ్రాఫర్లకు 'మర్యాదలు' జరిగాయి.

తర్వాతఘట్టం బొంబాయి మేయరుగారు చేసిన విందు. మేయరుగారే ప్రత్యేకంగా ఇండియన్ ప్రెస్ ఎసోసియేషన్ సంపాదకుడయిన శ్రీధర్ తెల్కార్ని, శ్రీ రఘువీర్ జీని టెలిఫోనులో ఆహ్వానించారు. కాని వారు మెత్తని చెప్పుదెబ్బలు మినహాగా, చీవాట్లతో సహా ప్రవేశించలేకపోయారు, పోలీసు జులుంకు గురైనారు. వారు నిరసన తెలియజేస్తే "బ్రిటిష్ రాజ్యం అంతరించింది ఇది మన స్వరాజ్యం" అని వెకిలి సమాధానం వచ్చింది.

తర్వాతరంగం మెరైన్ డ్రైవ్ లో ఏ. ఐ. సి. సి. సర్కసు (మాటవరసకు కాదండోయ్ నిజంగానే) అక్కడ సర్కసు రక్షకులు-పోలీసు అధికార్లు, కాంగ్రెసు వలంటీర్లు-ప్రజల్ని, ప్రెస్ వారిని పిచ్చికుక్కలులా సంభావించి ప్రవర్తించారు. ఈ చరిత్రాత్మక సర్కసు ప్రారంభంలోనే శ్రీ దాదాపాటిల్ లౌడ్ స్పీకరునుంచి ప్రెస్ 'ఫొటోగ్రాఫర్లు రెండు నిమిషాలుమాత్రం లోన ఉండవచ్చు-అదయినా ఫొటోలుతీసికొనేందుకుమాత్రమే. అయినా ఒక సెకండు కూడా యెక్కువ ఉండకూడదని' గర్జించారు. పాపం క్షమించుగాక! నిమిషంకూడా కాకమునుపే అల్టిమేటుంవచ్చింది. మరుక్షణంలోనే వేటకుక్కలు వెంటబడి తరమడం ప్రారంభించాయి.

ఈ వేటకుక్కల పాలబడ్డ బాధితుల తరఫున 'బ్లిట్జ్' పత్రికా సంపాదకుడు శ్రీ తోతుగుప్త కలగచేసుకొని 'ఇదేమి న్యాయం' అంటే, కిక్కురు మనకుండా అరెస్టుచేసి సి. ఐ. డిలకు అప్పగించారు. అంతటితో ఆగారా! అతనొక బ్రహ్మాండమైన కమ్యూనిస్టుగా చిత్రించారు. చివరకు ఆయన భార్య పోలీసు కమీషనరుదాకా తిరిగి భర్తను విడిపించుకొనే సరికి తలప్రాణం తోకకొచ్చింది — ఈలోపుగా ప్రెస్ ఫొటోగ్రాఫర్లకు, చరిత్రాత్మక ఎ. ఐ. సి. సి. సర్కసును చూడలేకపోయినందుకు, తలకో, కాలికో, చేతికో, అక్కడక్కడ విలువగలబహుమతులభించాయి.

చివరకు ఎ. ఐ. సి. సి. రహస్య సమావేశం హోటలుకు గస్తాపో రాజ్యాన్ని మించింది. చివరిరంగం కాంగ్రెసుహౌస్ భాటుక్ దేశాయి ఏ.ఐ.సి.సి. కార్యాలయోద్యోగి-లేచి ఆయన జర్నలిస్టుకూడాను. కనకనే యేమో? 'కట్టెను' యెత్తినట్లుయెత్తి బయటపారేశారు. కాంగ్రెసుహౌసు రక్షకులు - పోలీసువారు. ఈ అమానుష చర్యలు విపరీతమై, జంతు దశనుకూడా దాటిపోయాయి.

సోషలిస్టు నాయకుడు త్రికందాస్ మొబైల్ ఆసుపత్రిని పండిట్ జీచే ప్రారంభోత్సవం చేయించారు ఆయనకేం తెల్సు. ప్రథమంగా జర్నలిస్టులకే కట్లు కట్టాల్సి వస్తుందని- అక్కడ చాలమంది జర్నలిస్టులు మందు వేయించుకొన్నారు.

యు. పి. ఐ ప్రతినిధిగా వి. టి దేశపాండే ప్రభుత్వ భవనంలో జరిగే సమాచార సేకరణకు గవర్నరుగారి ఆహ్వానంపై వెడితే పోలీసుల వాతబడి తిరుగుమొహం పట్టాల్సివచ్చింది. గవర్నరుగారి ఆహ్వానం అంత మంటగల్సింది.

చివరకు చౌపతి బహిరంగసభలో కూడా జర్నలిస్టులకు ప్రెస్ఫొటోగ్రాఫర్లకూ స్థానం లేదు.

అసలు కొండవెనుక రహస్య మేమిటంటే దాదాపాటిల్ ప్రెస్ సెక్షన్ల పని పట్టాలని ఊహిదావట. దాంతో ఉండనే ఉన్నాడుగా- సర్దారుపటేలు మీటింగులో కార్మికుని కాల్చిపొట్టబెట్టుకొన్న డిప్యూటి కమీషనరు నగర్వాలా— ఆయన మంత్రాంగం నడిపాడు.

అందుకే యీ వాకవుటు! ఇంతటితో యిది ఆగదు. జర్నలిస్టులంతా బొంబాయిలో కలుస్తున్నారు- కాంగ్రెసుప్రభుత్వం మంచి దారికివస్తే సరేసరి... లేకపోతే... బొంబాయి ప్రభుత్వ వార్తలుగాని, బొంబాయి కాంగ్రెసు వార్తలుగాని వేసేదెవరో గాలిలో దాదాకే తెలియాలి.

(బ్లిట్జ్ నుండి)

వచ్చేసిన స్వాతంత్ర్యం

"వచ్చేసిందిరా, వచ్చేసింది"

"ఏమిటది? యుద్ధమా?"

"స్వాతంత్ర్యమోయ్ వదరా, మాదేల.?"

"ఏదీ, ఎక్కడుంది?"

"నెహ్రూప్రధానిఅయ్యాక రేడియోలో ఉపన్యసించాడు కూడ"

"నిజంగానా బాబూ! ఐతే అందరికీ కడుపునిండా తిండి . . "

"అయితేగానయ్యా, ఈ బ్లాకుమార్కెట్టు పోతాదంటారా?"

"ఇకనేం? స్వాతంత్ర్యం వచ్చేసింది పరిశ్రమలు జాతీయంచేస్తారు. జమీందారీలు రద్దు చేస్తారు మా జీతాలు హెచ్చుతాయి"

"జాతీయ విద్యావిధానం అమలులోకి వస్తుంది పండిట్ నెహ్రూ జిందాబాద్!"

"విశాలాంధ్ర వర్ధిల్లాలి! సోషలిస్టిండియా జిందాబాద్!"

"అన్నీ జరుగుతాయర్రా అన్నీ జరుగుతాయి తొందరపడకూడదు అంతే"

× × ×

"ఏమిటండీ, మీరు సమ్మెచేస్తున్నారట"

"ఔను బాబూ, ఇచ్చేజీతాలు తిండికేనా చాలక......"

"ఛాల్లేవయ్యా, నేర్చుకుపోయారు స్వతంత్రంవచ్చాక సమ్మెలేంటి?"

"మీకేంబాబూ, జమీందార్లు ఎన్నైనా చెప్తారు మా యిళ్లుచూస్తే తెలుస్తుందిమీకు"

"అదుగో, అచ్చంగా కమ్యూనిస్టుల్లా మాట్లాడుతున్నారు ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ....."

"ఛఛ మాకాఉద్దేశ్యమే లేదు. మాజీతాలు హెచ్చిస్తే మేము సమ్మె చెయ్యం"

"ఉదయాస్తమానాలు 'డెస్కు' ముందు కూర్చుంటాము"

"అక్షరాలదగ్గిరనుండీ చదువుచెప్తాం."

"ఇంత కష్టపడినా మాకు కడుపునిండా తిండిలేదు"

"ఇకనేం? మీరంతా కమ్యూనిస్టులే. మీ ఆటలేం సాగవు

"కుక్కని చంపాల్సి వస్తే పిచ్చికుక్కని చెప్పి మరీ చంపుతున్నారు అలావుంది"

"పోనీ మీరు మా జీతాలు హెచ్చింపించ కూడదు? సమ్మెజరగదు"

"మీ జీతాలు హెచ్చించడానికి ద్రవ్యం దక్కాలా ఆదాయంలేని ఖర్చా?"

"ఆదాయం వుంది 'బడ్జెటు' సరిచేస్తే సరిపోతుంది"

"మొనగాళ్లు బయలుదేరారు కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్పులుదిద్దుతారట పోండి"

× × ×

"జమీందారీలు రద్దుచేస్తున్నారట మన గతి?"

"ఏం రద్దుచేస్తే? లక్షల కొద్దీ పరిహారం వస్తుంది"

"అయితే మనకేం పరవాలేదంటారా?"

"జమీందారీలు పోతే, 'ఫ్యాక్టరీలు' పెడతాం. అయినా రద్దుబిల్లు అప్పుడే వస్తుందీ?"

"నమస్కారమండీ"

రచయిత:

శ్రీ పొన్నాడ సుబ్బారావు

"నమస్కారం ఇలా కూర్చోండి"

"జమీందారీల రద్దుబిల్లు..."

"ఇంకొక్క రెండు నెలలలో అయిపోతుంది - ఎప్పుడు 'బిల్లు, ప్యాసవుతుందా, ఎప్పుడు హాయిగా వుందామాఅనిచూస్తున్నా"

"పరిశ్రమలు జాతిపరం చేసేవిషయం..."

"నెహ్రూగారు చెప్పేరుకదండీ పరిశ్రమలు జాతిపరంచేస్తే ప్రస్తుతంలో కొన్ని చిక్కులున్నాయి".

"అయితే పరిశ్రమలు జాతిపరం చెయ్యరన్నమాట."

"నెహ్రూకంటె సోషలిస్టెవడండి, ఆయనకి తెలీదూ దాని బాగోగులు?"

× × ×

"నైజాం నవాబుకి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజల సమరం"

"పనిలేకపోతేసరి. అర్థంలేని సమరానికి"

"అదేమిటండీ, విశాలాంధ్రకోసం, నైజాం రాక్షసత్వానికి వ్యతిరేకంగా..."

"ఏడిశారు వీళ్లుచేసేదేమిటి?"

"మానవతులను చెరుస్తున్నారు. ప్రజల్ని దోచుకొంటున్నారు ఈ రాక్షస చర్యలకు వ్యతిరేకంగా మన తొంభైలక్షల సోదరంగులు పోరాడుతున్నారు. వారికి సహాయ పడడం మనవిధి"

"మన స్వతంత్ర ప్రభుత్వం నైజాంతో ఒడంబడిక చేసుకొంది సర్దార్ పటేల్ నవాబుతో రాజీ కుదురుస్తాడు. ఇప్పుడు మనమేమీ చెయ్యకూడదు"

"ఇది తెలంగాణా ప్రజలకు ద్రోహం చెయ్యడం నవాబును రక్షించడం"

"ఔనయ్యా, లేకపోతే నవాబును కూలద్రోస్తామా ఏమిటి? కాంగ్రెసు యెన్నటికీ అలా చెయ్యదు"

"మరి నెహ్రూ రాచరికాలు కూలద్రోస్తామన్నాడు"

"అలాగంటేనే గాని నవాబు ఇండియన్ యూనియన్లో చేరతాడూ?"

"చేరితేమాత్రం లాభమేంటి? వాడి నిరంకుశ పాలన మామూలుగానే వుంటుంది, ప్రజా ప్రభుత్వం యేర్పడదుగా"

"ప్రజా పభుత్వం 'అది కమ్యూనిస్టుల' ట్రిక్ కాంగ్రెసుది కాదు."

× × ×

"విద్యావిధానంలో మార్పు..."

"ఏంచెయ్యాలేమిటి మాట్లాడితే మార్పు. ఎందుకొచ్చిన మార్పు"

"జాతీయవిద్యావిధానం కాంగ్రెస్ హామీ యిచ్చింది."

"ఎప్పుడు? ఎలక్షన్లలోనా! అయితే ఫరవాలేదు"

"డిటెన్షన్ విధానం పూర్తిగా రద్దుచేయలేదు"

"బాగుంది ఒకళ్లు రద్దుచేసేదేమిటి? అదే రద్దు అవుతుంది. మీరుబాగాచదివితే ఎందుకు డిటెయిన్ చేస్తారు?"

"యువకులకు ఊరూరా తాలింఖానాలు, ఆటస్థలాలూ పెట్టిస్తామన్నారు.."

"ఔను అవిపెడితే మీ అవసరంగా కాళ్లువిరగగొట్టుకొంటారు. అందుకనే పెట్టించలేదు" × ×

తరువాయి 13వ పేజీలో

ఈ బానిస విద్యావిధానాన్ని

ఈ మధ్య మన ఆంధ్రదేశంలో పిల్లల నుద్దేశించి-సాహిత్యంచాలా తయారవుతోంది. దానికి తగిన ఆదరణ ఎక్కువగానే వుంది. 'చందమామ' 'బాల' మొదలైన పత్రికల అమ్మకం, రేడియోలవద్ద పిల్లల కార్యక్రమానికి బస్తీలోనున్నవారు చూపెడుతున్న ఆసక్తి, అవే బోధపరుస్తాయి. అయితే మనమూ మన బాలికలు, మన విద్యావిధానము, సోవియట్ బాల బాలికలు సోవియట్ విద్యావిధానంతో పోల్చి చూస్తే నక్కకు నాగలోకానికి అన్నట్లుగా వుంటుంది. మనవిద్యావిధానంపై 200 సంవత్సరాల బానిసత్వ ప్రభావం ఎలావుందో కొన్ని సమస్యల్ని పోల్చి చూస్తే తెలుస్తుంది.



సమస్త సౌకర్యాలతో తులతూగుతున్న సోవియట్ విద్యాలయాలు

మన పాఠ్య పుస్తకాలు ఒక్కసారి త్రిప్పిచూడండి. వానిలో యీనాటికీ వెనుక మన దేశాన్ని బ్రిటిష్ బానిసత్వంలో ముంచడానికి కృషిచేసిన అతి మహారథులు అయిన గవర్నర్లు, గవర్నర్ జనరల్సుయొక్క గొప్ప లక్షణాల పట్టిక-చూడగలం. జాతీయోద్యమంలో అనేక పోరాటాల్లో బలియైన వీరయోధుల గాథలు గాదు మనం అందులో-చూచేది. తాతా అనే గొప్ప కోటీశ్వరుని 'ప్రజా సేవను' గూర్చిన వర్ణనను చూడగలరు. ఆ తాతాగారు తన పరిశ్రమల్లో కార్మికులకు చక్కని భవనములు కట్టించాడట. యింకేమో......నని ప్రచారం. నరులరక్తం త్రాగి తెగబలిసిన కోటీశ్వరుల గొప్పతనాలా మన పిల్లలు నేర్చుకోవాల్సినది? (ఈ సంవత్సరం స్కూలులో 3-వ ఫారం పాఠ్యపుస్తకంలో మీరు చూడగలరు.) ఇక బి. ఏ. చదివేవారికి సహితం యేమి పాఠాలు నేర్పుతున్నారో తెలుసా? ప్రపంచ కష్టజీవుల సమీకరించి, ప్రపంచ సామ్రాజ్యవాదుల కోటను మొట్టమొదటగా బ్రద్దలుచేసిన "లెనిన్" మహాశయునిగూర్చి, సామ్రాజ్యవాదుల నేత 'చర్చిల్' సన్యాసి వ్రాసినపాఠం యీసంవత్సరం పుస్తకంలో చూడగలరు. ఇలాంటి వుదాహరణలు మన పాఠ్యపుస్తకాలలో, లక్షా తొంబది చూపించవచ్చును. ఇక మూఢనమ్మకాలు, వాటిఅనేక పిచ్చివ్రాత లుంటాయి. అన్నిటికంటె విశేషాలు జాగ్రఫీ సైన్సు మొదలైన విషయాల్లో చూడవచ్చును. ప్రపంచస్వరూపంఅంతా మారి మరొక క్రొత్తస్వరూపం యేర్పడినా పాత పటాలే. పాతపాతదేశాలే. ఆటంబాంబుల యుగంలో మనంవున్నాం. ఆటంను విభజించి దానిశక్తితో అనేక విధ్వంసక, లేక నిర్మాణాత్మక కార్యాలు సాధించవచ్చునని శాస్త్రం రుజావుచేసి అక్కడవుంటే, క్లాసులో 'ఆటం' అనేదాన్ని బ్రద్దలుచేయుటానికి వీలు లేదంటే లేదు అని పాఠాలువల్లిస్తూ వుంటారు. జీవితానికీ, క్లాసులోచెప్పే శాస్త్రానికీ సంబంధముండదు. బి. ఏ. వరకూ చదివినా నిత్యజీవితానికవుసరమైన జ్ఞానంలేనివాళ్లను మనం ఎందర్ని చూడలేం? కారణం మనబానిసవిద్యావిధానం,

సంపాదకీయం

ప్రజా స్వాతంత్ర్యంపై ప్రభుత్వదాడి! ప్రజాతంత్రవాదుల కర్తవ్యం!

కాంగ్రెసు మంత్రుల పరిపాలన నానాటికీ శృతిమించి రాగానపడుతోంది. దేశం నలుమూలలా నిర్బంధవిధానం విలయ తాండవం చేస్తోంది. అరెస్టులూ, లాఠీచార్జీలూ, ప్రభుత్వ దినచర్య లైపోయాయి. తుపాకి కాల్పులూ, బాష్పవాయుప్రయోగాలూ లెక్కకుమించుతున్నాయి శాంతి పేరిట అశాంతిజ్వాలల నెక్కువచేస్తోంది ప్రభుత్వం. చట్టాల పేరిట పత్రికాస్వాతంత్ర్యం హరించబడుతోంది. దేశం పేరుచెప్పి, ఇతర రాజకీయపక్షాల గొంతు నొక్కుతున్నారు.

మద్రాసు మంత్రివర్గం ఒక్క ఏప్రిల్ నెలలో అమలుజరిపిన దారుణ నిర్బంధ విధానం చూచేటట్లయితే, పౌరస్వ హక్కులను నాశనంచేయటంలో మన మంత్రులు అందరికన్నా ముందున్నారనిపిస్తుంది. 'దేశాభిమాని' 'ప్రజాశక్తి' పత్రికలను నిషేధించింది ప్రభుత్వం. బెజవాడ సబ్ ఇనస్పెక్టరు రామచంద్రమూర్తి ఇంకొక అడుగు ముందుకువేసి 'ప్రజాశక్తి ప్రెస్'ను కూడా స్వాధీనంచేసుకుని పోలీసు కాపలా పెట్టారు. ఆ ప్రెస్‌లోనే అచ్చులోఉన్న 'నవయుగ' పత్రికా ప్రతులను 'ఆంధ్రవనిత' ప్రతులనుకూడా పోలీసుఅధికారులు తమ స్వాధీనం చేసుకున్నారు. పత్రికలలోతప్పు లుంటే కోర్టులో కేసుపెట్టవచ్చుగదా! ఇంతకుముందు 'ప్రజాశక్తి' 'దేశాభిమాని' పత్రికలను ప్రభుత్వం ధరావతుకోరటం, హైకోర్టు తిరిగి ఇచ్చివేయమని తీర్పులు చెప్పటం అందరికీ తెలిసినవిషయమే! కాని మన ప్రభుత్వంవారు తమకోర్టులు కూడా అంగీకరించిన పత్రికా స్వాతంత్ర్యం కూడా అమలుజరపటానికి ఇష్టపడరు. ఇంతకన్నా దమనవిధానం మరేమికావాలి!

'మా భూమి' నాటక ప్రదర్శనంపై కూడా మద్రాసు ప్రభుత్వం నిషేధం విధించింది. ఇంతవరకూ ఆంధ్రదేశంలో వెయ్యిసార్లకుపైగా ఈ నాటకం ప్రదర్శింపబడింది, లక్షలాది ప్రజలు చూశారు. కె. ఎ. అబ్బాస్, నార్ల వెంకటేశ్వరరావుగార్లలాంటి సాహితీపరులెందరో 'ఇలాంటి నాటకాలే మన ప్రజలకు కావాలి!' అని ఉద్బోధించారు. కళాకారులు ఇది ఉత్తమ కళాఖండం అని కీర్తించారు. మంత్రి గోపాల రెడ్డిగారు అధ్యక్షత వహించిన ఆంధ్ర నాటక కళాపరిషత్తులో రచనకు ప్రథమ బహుమతి వచ్చింది. మద్రాస్‌లో జరిగిన ఈ నాటక ప్రదర్శనకు హాజరైన మంత్రులంతా 'నాటకం తెలంగాణా ప్రజాపోరాటాన్ని సజీవంగా చిత్రించింది' అని పొగిడారు. ఆంధ్రప్రజల నుత్తేజపరచి తెలంగాణా పోరాటానికి అండగా నిలబెడుతోంది 'మాభూమి' నాటకం. తెలంగాణా పోరాటాన్ని నీరసపర్చి, విచ్ఛిన్నం చేయటానికి సర్వశక్తులూ ఉపయోగించుతున్న మద్రాసు ప్రభుత్వానికి 'మాభూమి' నాటకం ఈనాడు 'కంటకం' గా కనపడింది గాబోలు!

గత నెలలోనే పశ్చిమగోదావరి జిల్లా అంతటా, బెజవాడ పట్టణంలోనూ కమ్యూనిస్టు సభలు జరపరాదనే పేరుతో 144 సెక్షన్ జారీచేయబడింది. బెజవాడలో జరగవలసిన ఆంధ్రరాష్ట్ర మహిళా సభనుకూడా నిషేధించింది ప్రభుత్వం. పౌరసత్వహక్కులు నెలకొల్పమని కలెక్టరు వద్దకు ఊరేగింపుగా వెళ్ళుతున్న మహిళా సభాప్రతినిధులపై లాఠీచార్జి! బాష్పవాయు ప్రయోగం! విచ్చలవిడి అరెస్టులు!

వెల్దిపాడులో జరిగిన గన్నవరం తాలూకా రైతుమహాసభ సందర్భంలోనూ కర్నూలుజిల్లా......టోలుగేట్ల అక్రమ పన్ను వ్యతిరేక ప్రదర్శనాల సందర్భంలో కూడా పోలీసులిదేవిధంగా దాడిచేసి విచక్షణారహితంగా అరెస్టులుజరిపారు. ఇంకా రాష్ట్రమంతటా అనేకమంది యువజన, రైతు, కూలీ, కమ్యూనిస్టు కార్యకర్తలెందరినో అరెస్టు చేశారు. అన్నిటినీ తలదన్నింది పెనమలూరులో ప్రభుత్వ వైఖరి! అక్రమంగా ప్రభుత్వం అడిగినంత ధాన్యం ఇచ్చుకోలేని పేదరైతులు తమకు తిండిగింజ లుంచమని కోరి నిరోధించినందుకు వారికి బహుమానం తుపాకి కాల్పులు!

పై ఘటనలేమి బుజావు చేస్తాయి? కాంగ్రెసు మంత్రులు ఎటు ప్రయాణం చేస్తున్నారు? గాలి ఎటువీస్తోంది?

ఒకప్రక్క శాసనసభలలో రాజ్యాంగ ముసాయిదా చిత్తుచట్టంపై బ్రహ్మాండమైన చర్చలు! మరొకప్రక్క పత్రికల కార్యాలయాలకు సీళ్లు! ఒకప్రక్కన కమ్యూనిస్టులు, దౌర్జన్యకారకులు, అని ఆరోపణ! మరొకప్రక్క ప్రజలపై కాల్పులూ, లాఠీచార్జీలూ! మద్రాసు రేడియోలో రామస్వామి రెడ్డియార్‌గారు మిల్లు యజమానులు దేశద్రోహులు అని ఉపన్యాసం!

(మిగతా 11 వ పేజీలో)

హైద్రాబాదుపై యూనియన్ ప్రభుత్వ యుద్ధం --

ఇండియన్ యూనియన్ ప్రభుత్వం హైద్రాబాదుపై యుద్ధం ప్రకటింపనున్నదని వార్తలు వస్తున్నాయి నిజాం - ఇండియన్ యూనియన్ రాయబారాలు, విఫలమవటం, పండిట్ నెహ్రూ మొదలు శ్రీ ప్రకాశం, కాశేశ్వరరావుల వరకు నైజాంపై యుద్ధం అవసరమైన ప్రకటిస్తామని పదేపదే ప్రకటనలు జేయటం యీ వార్తలను బలపరుస్తున్నాయి ఇంతేగాక ఇండియన్ యూనియన్ సర్వసేనాని జనరల్ బుచ్చర్ దక్షిణభారత దేశానికి ముఖ్య మిలటరీ కేంద్రమైన బెంగుళూరులో సైనిక విన్యాసాలను పరీక్షచేయుట, హైద్రాబాద్ సమస్యనుగూర్చి మద్రాసుప్రధానమంత్రి, ముఖ్య పోలీసుశాఖఉద్యోగులతో సంప్రతింపులు జరుపుట - యూనియన్ ప్రభుత్వం నైజాంపై యుద్ధం ప్రకటించనున్నదని స్పష్టంచేస్తుంది దీనినే కాంగ్రెస్ నాయకులు యూనియన్ సైన్యం హైద్రాబాదులో ప్రవేశించి బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరచుతుందని, రజాకార్లను నిర్మూలించుతుందని, ప్రజలుసుఖంగా జీవితం గడుపుటకు పరిస్థితు లేర్పరచుతుందని ప్రచారం జేస్తున్నారు ఈ ప్రచారం ద్వారా ఇండియన్ యూనియన్ యుద్ధప్రయత్నాల వెనుకనున్న ప్రజావ్యతిరేక దృక్పథాన్ని ప్రజలనుండి దాయ తాపత్రయ పడుతున్నారు

హైద్రాబాదుపై యుద్ధం ప్రకటిస్తామనే ప్రయత్నాలు, కాంగ్రెస్ నాయకుల ప్రకటనలు ప్రజలను ఆశ్చర్య చకితుల జేశాయి నైజాం వ్యతిరేక పోరాటానికి యధాస్థితి ఒడంబడిక ద్వారా వెన్నుపోటు పొడిచిన యూనియన్ ప్రభుత్వమా నైజాంపై యుద్ధం ప్రకటించి ప్రజాపరిపాలన ఏర్పర్చటం? అని ప్రశ్నిస్తున్నారు రజాకార్లు యూనియన్ ప్రాంతంపై దండెత్తితే ప్రజలు ప్రతిఘటించి తమ రాయబారాలకు కష్టనష్టాలు తెచ్చిపెట్టరాదని ప్రజలను కోరిన నెహ్రూ ప్రభుత్వమా - రజాకార్ల నిర్మూలనకు హైద్రాబాదుపై సైనిక సమీకరణ జేయుట? అని ఆశ్చర్యాన్ని ప్రదర్శిస్తున్నారు తెలంగాణా పోరాటాన్ని విచ్ఛిన్నం జేయుటకు నైజాం పోలీసులతో లాలూచీపడిన మద్రాసుప్రభుత్వ పోలీసు ఉద్యోగస్తులు: తెలంగాణా ప్రజానాయకులను యూనియన్ భూభాగంలో పట్టి నైజాం రాక్షసులకు యిచ్చిన మద్రాసు ప్రభుత్వ అధికారులా నైజాంపై యుద్ధ ప్రయత్నాలు నడపటం? అని విస్తుపోతున్నారు ఇప్పటికిన్నీ యూనియన్ ప్రభుత్వం నైజాంతో రాజీపడి భారత ప్రజలను ద్రోహంజేయు ధోరణిని వదలిపెట్టిందని అమాయికంగా మన కాంగ్రెస్ నాయకుల ప్రకటనలను నమ్మి సంబరపడుతున్నారు మరికొందరు ఇన్ని విభిన్న భావాలను ప్రజల బుర్రలలో రేకెత్తించిన యూనియన్ రాజ్యాంగ వేత్తల ప్రకటనలలోని అసలు ఆంతర్యం ఏమిటి ?

తెలంగాణాలో ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీల నాయకత్వాన నిజాం వ్యతిరేక పోరాటం నడుస్తోంది. ఈ పోరాటానికి నేటి కాంగ్రెస్ నాయకులు సంస్థానంలోని స్టేట్ కాంగ్రెస్ నాయకులు తోడ్పడటంపోయి, ద్రోహంజేసినా అవిచ్ఛిన్నంగా సాగిపోతుంది 2,500 గ్రామాలలో నైజాం పరిపాలనాచ్ఛాయలను తుడిచిపెట్టారు ప్రజాశత్రువులైన జాగీరుదారుల, దేశముఖుల భూములను బీదరైతులకు, వ్యవసాయ కూలీలకు పంచారు బంజర్లను సాగుకు తెస్తున్నారు ప్రజలచే ఎన్నుకోనబడిన గ్రామప్రభుత్వాలను నిర్మిస్తున్నారు. ప్రథమసారిగా మన దేశచరిత్రలో 'దున్నేవాడికే భూమి' అన్ననినాదం యీవిముక్త తెలంగాణా భూభాగంలో అమలుజరుపబడింది ఈ ప్రజాసామ్యం ప్రజాసైన్యాలను నిర్మించి నైజాం సైన్యాల, రజాకార్ల పిక్కబలం చూపించేలా జేస్తున్నాయి ఈ పరిస్థితులను నైజాం మార్చలేక పోయాడు విప్లవ తెలంగాణాను నైజాం రాక్షససైన్యాలు నిర్మూలించ లేకపోయాయి.

ఈ విప్లవ పోరాటాన్ని ద్రోహంజేస్తూ ఇండియన్ యూనియన్ నైజాంకు యిచ్చిన ఆయుధాలు, పెట్రోలు తెలంగాణా ప్రజాహృదయంలో మరింత ద్వేషాన్ని రగులుకొల్పినవేగాని ప్రజాపోరాటాన్ని తుడిచిపెట్టలేక పోయినాయి విముక్త తెలంగాణా భారత ప్రజలకు జూపిన యీ బాట ప్రజాసామాన్యాన్ని ఎంతగా ముగ్ధుల్ని జేసిందో మన పరిపాలకులైన కాంగ్రెస్ నాయకులను అంతగా కలవరపరచింది: కష్టజీవులైన భారతప్రజలుకూడ తెలంగాణా మార్గాన ముందుకుపో ప్రయత్నించిన - తాము నిలబెట్ట దలచిన పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ కూలిపోక తప్పదని గుర్తించారు అందుచేత భారతదేశంలోని కష్టజీవులు తెలంగాణా మార్గం తమ భవిష్యత్ మార్గమని గుర్తించి తెలంగాణాప్రజలకు అండగా సమీకరణ కాకమునుపే యీ విముక్త భూభాగాలను నాశనం జేయాలని కలలుగంటున్నారు అందుచేతనే వెనుక నైజాంకు తమశక్తికొలది సాయపడ్డారు కాని తెలంగాణా ప్రజావిప్లవాన్ని నైజాం అణచడంలో విఫలుడయ్యాడని నేటికి మనపరిపాలకులు గుర్తించారు అందుచేత యీ ప్రజాపోరాటాన్ని విచ్ఛిన్నం చేయుటకు వేరుమార్గాలు ఆలోచించవలసివచ్చింది ఇదే నేటి యుద్ధ ప్రయత్నాల వెనుకనున్న అంతరార్థం

ఈఅసలువిషయాన్ని కప్పిపుచ్చుకొనుటకు - ప్రజలందరిచేత ద్వేషించబడే రజాకార్లను అణచుటకు, ప్రజల మానమర్యాదల రక్షణకు తామీచర్య తీసుకొనవలసి వచ్చుచున్నదని ప్రకటనలుచేస్తూ ప్రజలను మోసపుచ్చ ప్రయత్నిస్తున్నారు.

నైజాంకీచకులు తెలంగాణా మానవతుల శీలాన్ని అపహరించుతూంటే, అక్కడ తెలుగుబిడ్డలు నైజాం నరహంతకుల కత్తులకెరయౌతుంటే, గృహదహనాలూ, దోపిడీలు విచ్చలవిడిగా జరుగుతూంటే, నైజాం రాక్షసిపై యుద్ధం ప్రకటించక, యధా

వ్యాసకర్త

యస్. వి నరసయ్య

నేతలు— తెలంగాణా[illegible]
బడి, పగవాడి కె[illegible]
ను త్తరించి జాగిర్దారుల[illegible]
తా నాక్రమించుకున్న
నైజాంపై యుద్ధానికిసి[illegible]
టంలోని అంతరార్థమే.
రెండు సంవత్సరాల
తటా ప్రజల మాన, మ[illegible]
టున్న 'రజాకార్లు' [illegible]
నేడుమాత్రమే మన ప్ర[illegible]
గుర్తుకువచ్చారు? ఈ [illegible]
సంవత్సరముల కాలం[illegible]

రెం[illegible]

యూనియన్ నైజా[illegible]
ఆయుధాలే - మన ప్ర[illegible]
గొనుటకు ఉపన్యా[illegible]
మన కాంగ్రెస్
ఇంతకాలం కాం[illegible]
కార్లు పచ్చి దోపిడీ
చుతునే, ఒడంబడిక[illegible]
చేస్తూ, అ నీచు[illegible] నేది[illegible]
పోరాడుతున్న కమ్యూ[illegible]
మహాసభ కార్యకర్తల[illegible]
గించుతున్న విషయం
మరుస్తారు? నైజాం
కార్లు ప్రజలపై జేస్తున్న
నుండి సంస్థాన ప్రజల
తెలంగాణా పోరాట
[illegible]న్ పోలీసులు పట్టి[illegible]
ఎందుకు వప్పగించాలి
సమాధానంలేదు ఈ ద[illegible]
చించిన నేటి యిండి[illegible]
ప్రయత్నాలవెనుక నిజా[illegible]
అర్థంచేసుకోగలం.
ఇండియన్ యూని[illegible]
త్నాలకు ప్రజా సాను[illegible]
యూనియన్ సైన్యా[illegible]
నైజాం నవాబు తో[illegible]

భవు ఒడంబడిక
సుకుని వీర తెలంగా
ాకు తీరని ద్రోహం
సిన ఈ ప్రభుత్వ
కు తలకాళ్లపై నిల
నే వాడిపత్తుక
రదాల్లి తన భూమి
ఈ సమయంలో
ం అని హుంకరించ
మిటి ?
నుండి సంస్థానమం
ర్యాదలను బలిగొం
రజ్యే అనుచరులు'
భుత్వ నాయకులకు
ంవత్సరం – రెండు
యిండియన్

ప్రజాపరిపాలన ఏర్పరచబడునని-రకరకాల నినాదాలను కాంగ్రెస్ నాయకులు ప్రచారం జేస్తున్నారు. ఈ ప్రచారం ద్వారా తెలంగాణా ప్రజాపోరాటానికి కాంగ్రెస్ నాయకులు యింతవరదాకా నైజాం నవాబుతో కలసిచేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకొనుటకు, నేడు 'శాంతి భద్రత'ల నెలకొల్పుటు అన్న పేరుతో విముక్త తెలంగాణాను తుడిచిపెట్టాలనే ప్రయత్నాలను ప్రజా దృష్టినుంచి దాచిపెట్ట ప్రయత్నిస్తున్నారు.

ప్రజాచైతన్యం పెన్నుబికుస్తూ, సంస్థానాలను రద్దుజేసే స్థితికి ప్రజాఉద్యమాలు బలపడినచోట్ల నవాబులను, చక్రవర్తులను యూనియన్‌లుగా ఏర్పరచి – ఇండియన్ ప్రభుత్వ తుపాకులతో ప్రజాపోరాటాం ణచుమూ – సంస్థానాల రక్షణకు పూను

కార్లపైనా?

ంకు సప్లయిజేసిన
ల ప్రాణాలు బలి
ాడు. ఈ విషయం
లకు తెలియదా ?
మంత్రులు, రజా
న్నారని అంగీకరిం
వారికి సాయం
చి వీరోచితంగా
నిస్టులను, ఆంధ్ర
ా నైజాంకు అప్ప
ఆంధ్ర ప్రజలెలా
పోలీసులు; రజా
కిరాతుక చర్యల
రక్షింపబూనిన,
వీరులను యూని
జాం రాక్షసులకు
? ఈ ప్రశ్నలకు
ర్వథంనుండి ఆలో
ప్రభుత్వ యుద్ధ
జాలను స్పష్టంగా

యన్ యుద్ధ ప్రయ
గాలిని పొందుటకు
పురోగమనంతో
ంప బడుతాడని,

కొని నేటి నెహూ్రుప్రభుత్వం నైజాం పరిపాలనను రద్దుజేస్తుందనిన ఎవరు నమ్మగలరు ? విముక్త తెలంగాణాలో ప్రజావిద్రోహులైన జాగీరుదారుల, దేశముఖుల భూములను బీదప్రజలకు – కూలీలకు పంచుట; బంజర్లను సాగుజేయుట; నైజాం రాక్షసమూకలనుండి ప్రజలను రక్షించుట – అరాజకాన్ని ప్రోత్సహించుట, దోపిళ్లుజేయుట క్రింద జమకట్టి నేటి మన ప్రభుత్వమూ తెలంగాణాలో ప్రజాప్రభుత్వాన్ని నిర్మించేశ ?

నైజాం నవాబు పరిపాలన నిర్మూలనకు మన యూనియన్ ప్రభుత్వం నిజంగా వాంఛించిన నేటి తెలంగాణా వీరులకు యీ ప్రభుత్వం ఎందుకు సాయపడదు ? తెలంగాణా పోరాటనాయకులను పట్టియివ్వాలనే ప్రయత్నాలను యెందుకు మానదు ? ఈ విషయాలు నేటి యూనియన్ ప్రభుత్వ యుద్ధప్రయత్నాల వెనుకనున్న నిజానిజాలను స్పష్టంజేస్తాయి.

నైజాంపై యూనియన్ సైన్యాలు దాడిచేసినా మన ప్రభుత్వం సంస్థానంలోని ఆర్థికవ్యవస్థను చెక్కుచెదరకుండా అట్టిపెట్టుటకు ప్రయత్నించక మానదు. 'శాంతి భద్రతల' పేరుతో తెలంగాణా

తస్మాత్ జాగ్రత! సి. పి. & అసఫ్ ఆలీ

ఒక లేఖను ఆధారంచేసుకొని లాబీ వర్గాలద్వారా అధికారరీత్యా తెలియడంవల్ల, ఇండియా ప్రజలను ప్రభుత్వాన్నీ అమెరికానుండి తిరిగివస్తున్న ఇద్దరు 'ఘనా' మనుష్యుల విషయంలో తస్మాత్ జాగ్రత! అని హెచ్చరించవలసి వస్తోంది. అసఫ్ ఆలీ, సి. పి. రామస్వామి అయ్యర్ – ఈ ఇద్దరు పెద్దమనుష్యులు ఆంగ్లో అమెరికన్ కూటమిలో ఇండియాను చేర్చటానికి ప్రతినిధులుగా జోరుగా ప్రచారం ఇండియాలో ప్రారంభిస్తారని ... సామ్యవాదం అంతమొందించటానికి పనికి ... పోమతుగల ఆంగ్లో-అమెరికన్ శక్తులు పనిచేస్తున్నాయని తెలుస్తోంది. అప్పుడే ఒక ప్రణాళిక అమెరికాలోనూ తయారుచేసిందట. 'మార్షల్' ... ... యూరోపుతో పాటు (ఎందుకైనా మంచిదనిట) ఆసియాఖండాన్ని కూడ ఒకసారి భోగభాగ్యాలతో నింపటమే 'ప్రణాళిక' ఆశయమని ... ... ముందు ఖర్చుల క్రింద 5 కోట్ల డాలర్లు ప్రత్యేకించి ... ... వేత్తలను కొనెయ్యటం – అంటే బాగుండదేమో? ... ... దరులను మేపటం – ఈ ప్రయోగం ఇటలీ ఎన్నికలలో ... ... చేస్తున్నాడు మార్షల్. అందుకే – సి. పి. & అసఫ్ ఆలీ – తస్మాత్ జాగ్రత!

విముక్త భూభాగాన్ని తుడిచిపెట్టుటకు జాగీరుదారుల, దేశముఖుల పరిపాలనను నెలకొల్పుటకు; ప్రజాప్రభుత్వం 'దున్నేవాడికే భూమి' అన్న సూత్రంతో అమలు జరిపిన భూసంస్కరణలను రద్దుజేయుటకు పూనుకొనక మానదు. యూనియన్ ప్రభుత్వం యీ ప్రజాద్రోహాన్ని నేడు మరొక రూపంలో జేయ తలపెట్టకుండ యున్న; నైజాంపై యుద్ధం జేయవలసిన అవసరమే లేదు. తెలంగాణా గెరిల్లాలకు ప్రజలకు ఆయుధాలిచ్చిన; నిజాం సైన్యాలకు నామరూపాలు లేకుండ నాశనం జేయగల శక్తి నేడు సంస్థానప్రజలకుంది.

గ్రహించి విముక్త తెలంగాణా రక్షణకు సమాయత్తమవ్వాలి. విముక్త తెలంగాణా భారతదేశంలో నెలకొల్పిన ఆర్థికవ్యవస్థను సమర్థి చెప్పి, 'దున్నేవాడికే భూమి' అనే పవిత్ర సూత్రంతో నిర్మింపబడుతున్న తన ప్రజాస్వామిక ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం గుర్తించాలి. యూనియన్ ప్రభుత్వం ప్రజారాజ్య విద్రోహాన్ని బట్టబయలు చేయాలి. అందుకు యూనియన్ ప్రభుత్వం విముక్త భూభాగాలను గుర్తించాలి; తెలంగాణా ప్రజలకు ఆయుధాలివ్వాలని, దున్నేవాడికే భూమి అనే సూత్రాన్ని అంగీకరించి అమలుజరపాలని కోరాలి.

విముక్తతెలంగాణాపైనా?

నైజాం యీ ప్రజాశక్తిని నాశనం జేయ లేకపోవుటచేత నేటియూనియన్ ప్రభుత్వ నాయకులు నైజాం రజాకార్ల వ్యతిరేక నినాదాలతో యీపని కొడితట్టారు. కాని యదార్థంలో జరుగనున్నది, పతనమవుతున్న నిజాంను నిలబెట్టుటకు తుడుచుకొనిపోతున్న దోపిడీ ఆర్థికవిధానాన్ని నిలబెట్టి బానిసత్వం, కట్టి మున్నగువాటిని పునర్ స్థాపించుటకు ప్రయత్నించటం.

ఆంధ్రప్రజలు, భారతప్రజలు యూనియన్ ప్రభుత్వ యీ విద్రోహపంథాను యూనియన్ కాంగ్రెస్ నాయకులు ... ప్రజాకోర్కెలయెడ విముఖతే తీసిరించ తత్వాన్ని బయల్పరుచుతుంది.

నైజాంమీద యూనియన్ ప్రజలకున్న వ్యతిరేకతను యీవిధంగా ఉపయోగించుకొని తమ వర్గప్రయోజనాలకొరకు మేక తోలు కప్పిన పులివలె విముక్త తెలంగాణాను ద్రోహంజేయ తలపెట్టుచున్న కాంగ్రెస్ నాయకుల నిజస్వరూపాన్ని బట్టబయలు చేయాలి. ఇదే నేటి ఆంధ్ర ప్రజల, యువకుల కర్తవ్యం. విప్లవ తెలంగాణా రక్షణసాధనం.

అప్పులుపెట్టి ప్రజలను బానిసలుగ చేసేందుకు అమెరికా కుయుక్తులు

అభివృద్ధినిరోధక పత్రికలు వూపిరి సలపకుండా యుద్ధోన్మాదాన్ని ప్రచారం చేస్తున్నవి. ప్రపంచాన్నంతా పెద్ద సంక్షోభం ఆవరించిందని, యేక్షణానైనా మరో యుద్ధం సంభవమనే వార్తలను ప్రచారంచేస్తున్నాయి. ఈ వార్తలు యిందులో పెద్దమోసం, బెదిరింపువున్నది. ప్రపంచ వాతావరణాన్ని విషపూరితం చేయడంలో ప్రపంచ అభివృద్ధి నిరోధకుల ప్రభావ మెంతగావుందో ఈవార్తలద్వారా తెలుసుకోవచ్చు. మారణాయుధాల నుత్పత్తిచేసే కోటీశ్వరులే యెక్కువగా యుద్ధోన్మాద ప్రలాపాలను చేస్తున్నారనే సంగతి మరచిపోకూడదు.

కొద్దిరోజుల క్రితం యుద్ధోన్మాద పరవశుడైన ట్రూమన్ అమెరికన్ కాంగ్రెసుకు దురాక్రమణపూరిత సందేశంయిచ్చిన పిమ్మటే అమెరికను వార్తాపత్రికలు కొన్ని ముఖ్య విషయాలను బయటపెట్టాయి. అమెరికను ప్రభుత్వంలో "ఫారెస్టాల్ ముఠా" అనే ఒకముఠా ఏర్పడిందట. హారీమన్, లోవెట్, లే, ఫారెస్టాల్ లు కలసి యీ ముఠాగా యేర్పడ్డారట. వీళ్ళంతా వాల్‌స్ట్రీటు (అమెరికను) కోటీశ్వరులతో దగ్గర సంబంధం వున్నవాళ్ళే. ఫారెస్టాల్ ఒకప్పుడు డిలాన్, రీడ్ మొదలైన కోటీశ్వరులకు చెందిన బ్యాంకింగుసంస్థ కధ్యక్షుడుగా పనిచేశాడు. వాణిజ్యశాఖా కార్యదర్శి హారీమన్ "బ్రౌన్ బ్రదర్సు అండ్ హారీమన్" అనే పెద్దబ్యాంకింగు సంస్థకధిపతి. రాజ్యాంగశాఖ ఉపకార్యదర్శి లోవెట్ కూడ యీ సంస్థకు చెందినవాడే. ట్రూమన్ సలహాదారుడైన అడ్మిరల్ లే యీ కోటీశ్వరుల బంటే. రోజురోజుకి అభివృద్ధి నిరోధకంగా, ప్రమాదకరంగా తయారవుతున్న అమెరికను ప్రభుత్వ సంధాను నిర్ణయించుతున్నదీ ముఠాయే. వీరిని ప్రభుత్వంలో పెత్తనం సాగించుతున్న ముఠా అనవచ్చు.

ట్రూమన్ యిటీవలి వుపన్యాసం పాత రాగాన్నే ప్రతిధ్వనిస్తున్నది. యూరపులో అభివృద్ధి నిరోధక శక్తులను బలపరచడం, యుద్ధకాలపు అమెరికను లాభాలను అదే విధంగా నిలబెట్టుకోవడం వీరి ప్రధానాశయం. ఇదేవిషయాన్ని ట్రూమన్ వుపన్యాసానికి [illegible] రోజులు ముందుగా న్యూయార్కు కోటీశ్వరులపత్రిక "జర్నల్ ఆఫ్ కామర్స్" ఒక వ్యాసంలో స్పష్టంగా చెప్పింది. యుద్ధభయంగాని, యుద్ధంగాని వుంటేనే ధరలు పెరుగుతవని అప్పుడార్థిక సంక్షోభాన్నెదుర్కోవచ్చునని వ్యాసకర్త వ్రాశాడు. వ్యాసకర్తపేరు జూలెస్ బ్యాకీ. ఫ్రాన్సు పతనమైనప్పుడు సాగిన రక్షణ కార్యక్రమంలో వలెనే దేశప్రభుత్వాలు సరుకులు కొనేందుకు యుద్ధప్రమాద ముండాలని కూడా సిగ్గువిడచి వ్రాశాడు. మందుగుండు సామాగ్రి విమాన నిర్మాణం వీటిలో ప్రాధాన్యత వహించుతవి. అప్పుడు మార్కెటు పెరుగుతుంది. ధరలు పెరుగుతవి......

రాబోతున్న ఆర్థికసంక్షోభాన్ని తట్టుకోడానికై అమెరికను కోటీశ్వరులు చేస్తున్న కుట్రలే యుద్ధోన్మాదానికి మూలమని ఆ వ్యాసం స్పష్టం చేసింది. మొన్న మార్చిలో

రచన:
ఐ. యెర్మాషేవ్

"కీవెస్ట్" అనే చోట (ఫ్లారిడా లోనిది) యీ అభివృద్ధినిరోధక మూక ఒక రహస్యసమావేశం జరిపారు. అందులో ఫారెస్టాల్, ముఖ్య సైనికాధికారులు, ప్రముఖ రాజకీయవేత్తలుపాల్గొన్నారు. ఏయే అంశాలమీద పెద్ద మొత్తాలను ఖర్చుపెట్టాలో నిర్ణయించబడింది. సైనిక సమీకరణశాఖ పునర్నిర్మాణం, అమెరికాలోని పెద్దపెద్ద వైమానిక కేంద్రాలను పునర్నిర్మించడం, మధ్యధరాసముద్ర ప్రాంతంలో పెద్దపెట్టున సైనికసమీకరణ చేయడం యీ అంశాల్లో ప్రధానమైనవి. యుద్ధకాలంలో సైనికాయుధాలు సప్లయిచేసిన కంపెనీలతో తిరిగి కంట్రాక్టులు చేసుకోవడం, సైనిక స్టోర్సులన్నీ తిరిగి పనిచేయడం జరుగుతుంది. కెనడా, అలాస్కా తీర ప్రాంతాలలో రాడార్ కేంద్రాలు (radar instalaltions) విరివిగానిర్మించబడతవి. ఇంకా యెన్నో అంశాలు ఆ సమావేశంలో చర్చించబడ్డవి. ఇవన్నియు యుద్ధవ్యాపారానికీ యుద్ధోన్మాదానికీ, డబ్బుకీ - రాజకీయాలకూ, రాజనీతికీ - లాభాలకు యెంత సంబంధముందో ఋజువు చేస్తున్నవి.

బ్రిటిష్ టోరీపత్రిక "టైమ్సు" మార్చి 6 న అమెరికా యుద్ధసన్నాహాల బాధ్యత నెంతవరకు పంచుకుంటుందని ప్రశ్నించింది. బ్రస్సెల్స్‌లో చేసుకున్న మిలటరీఒడంబడికకు కారణభూతమైన దాన్ని గురించే అది ప్రశ్నించింది. ట్రూమను చేసిన వాగ్దానాలనుగూర్చి ప్రశ్నించింది. యుద్ధభారాన్నంతా ప్రజలే మోయాలని అమెరికను పాలకవర్గాల అభిప్రాయం. ఒక్క అమెరికనుప్రజలే కాకుండా, ఆమెరికను తాబేదారు ప్రభుత్వాలక్రిందనున్న ప్రజలంతా యుద్ధభారాన్ని మోయాలని వారి అభిప్రాయం.

స్నేహం ఉపకారబుద్ధితో కూడుకొని వుంటుందంటారు. అమెరికా పశ్చిమయూరపు దేశాలకు ఉపకారంతక్క అన్నీ యిస్తానంటున్నది. కావాలని అమెరికా యుద్ధోన్మాదాన్ని పశ్చిమయూరపుదేశాలకు వ్యాపింప చేస్తున్నది. ఆ దేశాలను ఆయుధసేకరణ పోటీలోకి దింపింది. ఇటీవలనే ఫ్రెంచి సైన్యాధికారులు సైన్యాన్ని మిలియనువరకు పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఫ్రాన్సు యింత పెద్దసైన్యాన్ని పోషించలేదు. కావలసిన ఆయుధాల నుత్పత్తి చేసుకోలేదు. అందుకు ఫ్రాన్సు అమెరికా "సహాయం"మీద ఆధారపడుతున్నది. అమెరికా "సరసమైన" "ధరలకు" "సహాయం" చేయడానికి సిద్ధంగావుంది. మార్చి 15 న విదేశాంగ వ్యవహారాల కమిటీ రహస్య సమావేశంలో మార్షల్ గ్రీసు, టర్కీల కాయుధాల సప్లయి చేయడానికి 275 మిలియను డాలర్ల అప్పును కోరాడు. ఫ్రాంకో - స్పెయినుకు కూడ యిటువంటి "సహాయం" చేయడానికై అనుమతి కోరాడు. అమెరికాలో ఆయుధాలు కొంటున్నందుకు చంగ్-కై-షేక్‌కు 570 మిలియను డాలర్ల "సహాయం" ఇవ్వబడింది మార్షలు ప్లాను నంగీకరించే 16 దేశాలకిచ్చే అప్పులుకూడ - యుద్ధానికి కావ

(మిగతా 11 వ పేజీలో)

లసిన ఆయుధ సేకరణకే — యెక్కువగా వినియోగించబడతవి

ఈ పెట్టుబడులు, అప్పులు ఆమెరికా దయ దలచి యివ్వడం లేదని వేరే చెప్పనక్కర లేదు అప్పులను తీర్చాలి ఆయుధ సేకరణలో పోటీల కీడ్చి పశ్చిమ యూరపు రాజ్యాలను అమెరికా బ్యాంకులకు పెద్ద మొత్తాలతో బాకీపడేటట్లుచేసి ఆ ప్రజలను బానిసలుగా చేసుకోవాలని "ఫారెస్టల్ మతా" యెత్తు ఈ అప్పులమీది అయ్యే వడ్డీని తీర్చడానికే ఆ ప్రజలెంతో పన్నుభారాన్ని మోయాల్సి వుంటుంది. ఆదేశాలన్నీ తమ సైని ఖర్చులనధికం చేయడం అమెరికను "ఉపకారుల" వరతులలో ముఖ్యం! బ్రిటను మొదలైన పశ్చిమ దేశాలిందుకు నిదర్శనం

1946 లో వాషింగ్టనలో యుద్ధ పరికరాలను స్టాండర్డయిజు చేయాలనే స్కీము ప్రతిపాదించబడింది గాని కిప్పుడు యుద్ధసన్నాహాలు ఆధారంగా చేర్చబడ్డవి మొత్తంమీదవీటన్నిటి వుద్దేశం ఆయుధాలకొరకు విదేశాలిచ్చే ఆర్డర్ల ద్వారా, అమెరికను కంపెనీలకులాభాలు సంపాదించి పెట్టడం, దీన్ని అమెరికను ప్రభుత్వం యుద్ధసన్నాహాలకు పెద్ద మొత్తాలను ఖర్చు పెట్టేటట్లు చేయడం, యితర దేశాలను యుద్ధసన్నాహాల కీడ్చడం అనే రెండు పద్ధతులద్వారా సాధించ దలచారు అమెరికను కోటీశ్వరులు అంటే ఆయా దేశాల ప్రజలు అమెరికను కోటీశ్వరుల బానిసలుగ తయారవుతారు ఒక ప్రక్క తరుగుతున్న వేతనాలు, జీవనప్రమాణం తగ్గుతున్న రోజుల్లో మరో ప్రక్క అమెరికను "సహాయం" భారాన్నెందుకు నెత్తిన మోయాలో ప్రజలంతా ప్రశ్నించుకోవాలి

ద్వేషమూ బయటు పడకపోవు ప్రేమను కొనటమనేది సాధ్యమైన పని కాదు!

15 వ పేజీ తరువాయి.

ధనిక వర్గం ప్రజల్ని అమ్మటం యివ్వాళ కొత్తదైన వ్యాపారం కాదు రాజకీయ స్వాతంత్ర్యం నశిస్తోందని మాత్రమే కాదు మా దుగ్ధ. యూరపులో వున్న ఆత్మీయ సంపదంతా దోపిడీగాళ్లు కొల్లగొడుతున్నారు. ప్రతిఘటనోద్యమం ప్రారంభమైంతర్వాత ఫ్రాంసులో సిసలైన మేధావులు ముందుకొచ్చారు. అప్పటికే పుస్తకాల షాపులన్నీ అమెరికను చెత్తతో కుర్లు కంపుకొట్టాయి ఇటలీలో మాలపీడ్రాతల పునాదులమీద లేచిన సినీమాను చూచి అందరూ సంతోషించారు. ఐతేనేం! ఆదేశంలో హాలీవుడ్ నగ్నచిత్ర ప్రదర్శనం విచ్చల విడిగా జరుగుతోంది

ఇదివరకు టర్కీకి 'జబ్బుమనిషి' అనే పేరుండేది. లండన్ పేరిస్ వియన్నాలు మందులు పెట్టి చావకుండా చూచాయి. ఈనాడు ధనికవర్గం ఆ 'జబ్బు'ని అంటించుకుంది. ఆబాధ పడలేక మేనల్లుడైన అమెరికాని ఇంజక్షను చేయమని ప్రార్థించింది మేనల్లుడి దగ్గర డబ్బు ప్రోగుపడేప్పటికి మేనమామై కూర్చున్నాడు

ఈ ధనిక వర్గం గొడ్డుపోయింది. ఏదో "కనక పోతుందా?" అని కలలు గనటం అవివేకం ఫ్యాక్టరీలు మూసేసి, కాఫీ సముద్రపు నీళ్లలో కలిపి సర్వనాశనానికి కారణమైన యీ ధనిక వర్గాన్ని తలతనివందిఫాసిజం అంతకంటే ఘోరమైన పైశాచిక కృత్యాలు సాగించింది.

ఇవ్వాళ యూరపు సంస్కృతిని మనం పూర్వకంగానూ నిరంతరంగానూ అభివృద్ధి చెయ్యాలనుకునే వాళ్లెవళ్లయినా వున్నారూ అంటే-వాళ్లుసోవియట్ ప్రజలు. మాసోవియటు సంస్కృతికీ, విప్లవానికీ అవినాభావసంబంధముంది మేం భవిష్యత్తువైపుకు చూస్తున్నాం. మా సంస్కృతి భవిష్యత్తులోకి పురోగమిస్తోంది అంచేతనే మానవజాతి నిర్మించుకున్న అమూల్యగతాన్ని మేం అర్థంచేసుకుంటాం. అభిమానిస్తాం మాకూ,మాసంస్కృతికీన్నీ, పరభేదాలు లేవు యూరపుకు చెందిన పవిత్రశిలలున్నది ఒక్క రోంలోనూ, పారిస్ లోనూ, లండన్ లోనూ, ప్రేగ్ లోనూ మాత్రమే కాదు అవి కీవ్ లోనూ వున్నయి. నొవ్గొరాడ్ లోనూ వున్నాయి. మాస్కోలోనూ వున్నాయి

మూడో ప్రపంచ యుద్ధాన్ని సృష్టించి సర్వమానవ హననం చెయ్యాలని చూచే నరహంతకుల చేతుల్లోంచి నవ్యసమాజ వ్యవస్థని, ప్రాచీన వుత్తమ సాంప్రదాయాన్నీ రక్షించుకోవాలి మనం. మనం ఏవగించుకునేది అమెరికన్ సంస్కృతిని గౌరవించే ఏకాగ్రమనస్కుల ఇంగ్లీషువాళ్లనో ఫ్రెంచి వాళ్లనో కాదు. అమెరికను పైశాచికత్వం ముందు మోకరిల్లి దీప ధూప నైవేద్యాల్ని పెట్టే బానిసబుద్ధుల్ని యేవగించు కుంటున్నాం మనం. ఈబానిసబుద్ధులమతానికీ, ఇర్వింగ్, లాంగ్ ఫెలో, హెమింగ్-వేల సాంప్రదాయాలకీ వుత్తర దక్షిణ ధృవాల వ్యతిరేకత,భేదం వున్నాయి.

వీళ్ల దేవుడు మార్షల్, 'మార్షల్ చెక్ బుక్' వీళ్ల భగవద్గీత! వీళ్లమతం!,,

అనువాదం — శ్రీ ఏ. పిచ్చేశ్వరరావు —

ఆచరణలో ఆ మిల్లుయజమానుల గాదెలజోలికి కూడా పోని ప్రభుత్వాధికారులు ధాన్యసేకరణ పేరుతో రైతులపై తుపాకి కాల్పులు!

ఏమిటి వీటి అంతర్యం! ప్రభుత్వం చెప్తున్నట్లు ఈ అలజడికి, ఈ అశాంతికి కారణం కమ్యూనిస్టుల దౌర్జన్య ప్రేరేపణయేనా? కాదు! సోదర 'కృష్ణాపత్రిక' సంపాదకీయంలో వ్రాసినట్లు ప్రభుత్వం ప్రజల సమస్యలు తీర్చలేకపోవటమే ఈ అశాంతికి కారణం ఎన్నికలలో ఎన్నో వాగ్దానాలు చేశారు కాంగ్రెసు నాయకులు జమీందారీ విధానం రద్దుచేస్తామన్నారు. దొంగవ్యాపారులను ఉరితీస్తామన్నారు. ప్రజలందరికీ తిండి, బట్ట లభించే

(7 వ పేజీ తరువాయి)

సుఖప్రదమైన రాజ్యాంగం యేర్పరుస్తామన్నారు అరచేతిలో స్వర్గం చూపారు ఎన్నికలగాయి. కాంగ్రెసు నాయకులు గద్దెకెక్కారు రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. జమీందారీ రద్దుబిల్లులు వాయిదా వేయబడుతున్నాయి. దొంగ వ్యాపారులు స్వేచ్ఛారాజ్యం చేస్తున్నారు. ప్రజకు తిండి లేదు! బట్టాలేదు! 'ప్రజాశాంతి రక్షణచట్టం' 'అశాంతి మాపకబిల్లు'లూ అమలులోకి వచ్చాయి. 'అరచేతి స్వర్గం,నరకంగా మారింది. ఇదే అశాంతికి మూల' కారణం! ఈ సమస్యా పరిష్కారానికి పూనుకోనంతకాలం పత్రికలకు సీళ్లువేసినా సభలను నిషేధించినా, ప్రజాసేవకులను అరెస్టుచేసినా, పోలీసు బడ్జెటులు పెంచినా నిష్ప్రయోజనమని ప్రభుత్వం గుర్తించాలని మా హెచ్చరిక!

ప్రజాస్వామ్య కాంక్షితులందరికీ నాడొకటే వినతి నేడు జరుగుతూన్న నిర్బంధం ఏ ఒక్క రాజకీయ పక్షానికీ సంబంధించింది కాదు! యిది ప్రజాతంత్ర వాదులందరికీ సంబంధించిన సమస్య! కాలాతీతం కాకముందే అన్ని ప్రజాసంఘాలూ, ప్రజాస్వామ్యకాంక్షులూ ఈ నిర్బంధాన్ని అరికట్టటానికి నడుములు బిగించాలి.

అవీ - ఇవీ

దేశమంతటా అరెస్టులు - లాఠీచార్జీలు - కాల్పులు
నిషేధాజ్ఞలు - బాష్పవాయు ప్రయోగం

ఈ రాక్షసరాజ్యం ఇలా కొనసాగవలసిందేనా?

'చతుర్విధ స్వాతంత్ర్యం!'

ఆగష్టు 15 న మనదేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు కాంగ్రెసునాయకులు గద్దె లెక్కారు. పరిపాలన కొనసాగిస్తున్నారు. ఈక్రిందివార్తలనుబట్టి మనకొచ్చిన 'స్వాతంత్ర్యం' విలువను పాఠకులు గ్రహించగలరు.

'సభాస్వతంత్రం!'

ఏప్రిల్ 22 వ తేదీన గన్నవరంతాలూకా రైతుమహాసభ వెల్దిపాడులో జరిగింది 300 మంది ప్రతినిధులు వచ్చారు. వివిధతీర్మానాలూ చర్చించారు. ఎన్నికలు జరిగాయి రాత్రికి బహిరంగసభ జరగాల్సివుంది. ఇంతలోకే నిషేధాజ్ఞ! ఊరేగింపుగాని, బహిరంగ సభగాని జరపరాదని ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. పౌరసత్వ హక్కులపై ఈ దాడిని వారు సహించలేకపోయారు. నిషేధాజ్ఞను ధిక్కరించి బ్రహ్మాండమైన ఊరేగింపు జరుగుతుండగా పోలీసులు దాడిచేశారు. చేతికందిన వారిని అందినట్లు లాఠీఛార్జి చేశారు గ్రామ ప్రజలపైబడి అమానుషంగా హింసించారు. ఆరాత్రి 400 మందిని గ్రామమున్సబు ఇంటి వద్ద బంధించారు అందులో 64 మందిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది

* * *

ఏప్రిల్ 25, 26 తేదీలలో ద్వితీయఆంధ్ర రాష్ట్ర మహిళాసభ బెజవాడలో జరపటానికి అన్ని యేర్పాట్లు చేసుకున్నారు. 24 వ తేదీన ప్రభుత్వం మహాసభను నిషేధించుతూ ఆర్డరు జారీచేసింది ఈ నిషేధాన్ని తొలగించమని కోరటానికి కలక్టరు వద్దకు రాయబారం వెళ్లటానికి, వచ్చిన ప్రతినిధులూ, పట్టణ మహిళలూ ఊరేగింపుగా బయలుదేరారు ఊరేగింపు గాంధీనగరం చేరేటప్పటికి సబ్ఇన్స్పెక్టరు రామచంద్రమూర్తి 3 లారీల పోలీసులతో ఊరేగింపుపై లాఠీచార్జీ చేశారు. అంతటితో ఆగక బాష్పవాయు (టియర్ గ్యాసు) ప్రయోగం చేయించాడు. చాలామంది స్త్రీలు స్పృహతప్పి పడిపోయారు. దారేపోయే వారిని కూడా విచక్షణా రహితంగా కొట్టారు పోలీసులు. తర్వాత 78రిని అరెస్టుచేశారు అరెస్టయిన వారిలో ప్రపంచ యువజన నాయకురాలు శ్రీమతి విద్యాకనూగా, ఆంధ్ర మహిళా నాయకురాండ్రు డాక్టర్ కె. అచ్చమాంబ, మానికొండ సూర్యావతి మొదలగు వారున్నారు. వీరందరినీ నందిగామ సబ్ జైలుకు పంపారు. తర్వాత 28 వ తేదీన 16 గురు మినహా మిగతావారందరినీ వదిలిపెట్టారు ఈ దారుణ నిర్బంధవిధానాన్ని పట్టణ పౌరులు చాలా అసహ్యించుకుంటున్నారు

* * *

'పత్రికా స్వాతంత్ర్యము!'

కమ్యూనిస్టుపార్టీపై నిందలారోపించటమే పనిగా పెట్టుకున్న వందలకొలదీ పత్రికలను సహించగలిగిన కాంగ్రెసు మంత్రులు ఒక్క కమ్యూనిస్టు దినపత్రికనుకూడా సహించలేకపోయారుగాబోలు! మద్రాసురాజధానిలో నిషేధించగా మిగిలిన కమ్యూనిస్టు ఏకైక దినపత్రిక 'ప్రజాశక్తి' పైన కూడా మద్రాసు ప్రభుత్వం నిషేధాజ్ఞలు జారీచేసింది. ఏప్రిల్ 22 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు బెజవాడ పోలీసులు ప్రెస్ కూడా స్వాధీనంచేసుకుని ఆఫీసుకు సీలువేసి పోలీసు కాపలాపెట్టారు. పత్రికాస్వాతంత్ర్యంపై జరిగిన ఈ దాడిని ఖండిస్తూ 'ఆంధ్రప్రభ' 'కృష్ణాపత్రిక' సంపాదకీయవ్యాసాలు వ్రాశాయి

* * *

'వాక్స్వాతంత్ర్యం!'

ఉన్నట్టుండి మద్రాసుప్రభుత్వం ఏప్రిల్ 21 న 'మాభూమి' నాటక ప్రదర్శనం నిషేధించింది మద్రాసులో ఈ నాటక ప్రదర్శనానికి అధ్యక్షత వహించిన, హోజరైనమంత్రులంతా నాటకం తెలంగాణా పోరాటాన్ని చక్కగా చిత్రిస్తోందనీ, ఇటువంటి నాటకాలే కావాలనీ ఉపన్యాసాలిచ్చారు. వారికెందుకనో గాని ఇప్పుడా ప్రదర్శనంనచ్చలేదు. కాంగ్రెసు నాయకులు 'యథాతథపు ఒడంబడిక'తో తెలంగాణాకు చేసి-ద్రోహం చాలలేదుగాబోలు ఇప్పుడు 'మాభూమి'పై కూడా నిషేధం జారీచేశారు

* * *

'చర్యాస్వాతంత్ర్యం!'
(Freedom of Action)

కృష్ణాజిల్లాలో రెవిన్యూ, పోలీసుఅధికారులు రైతులపైబడి నిర్బంధంగా ధాన్యసేకరణ ప్రారంభించారు. మార్చి నెలలో కృష్ణాపురంలో విరుచుకుపడ్డారు ఏప్రిల్ లో బెజవాడ తాలూకా పెనమలూరుపై బడ్డారు తిండి గింజలుమాత్రమే అట్టిపెట్టుకున్న పేదరైతుల ధాన్యం బలవంతంగా తీసుకవెళ్ళటానికి ప్రయత్నించారు గ్రామస్థులీ అక్రమాన్ని నిరోధించారు. వెంటనే పోలీసులు తుపాకులు కాల్చారు. పలువురు గాయపడ్డారు. 30 మందిని అరెస్టుచేసి నానాబాధలు పెట్టుతున్నట్లు తెలుస్తోంది

* * *

భస్మాసుర హస్తం!

బొంబాయి పోలీసుమంత్రి మొరార్జీదేశాయి అందరినీ తలవన్నాడు బొంబాయి అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యులు దత్తా దేశముఖు, బాపూసాహెబ్ భాస్కర్ గార్లనూ, 'ఇంక్విలాబ్' సంపాదకుడు యస్ యన్ సాధానూ 'శాంతి రక్షణచట్టం' క్రింద బొంబాయిపోలీసులు అరెస్టు చేశారు * * *

కర్నూలుజిల్లా యువజన సంఘ ఆర్గనైజరు కామ్రేడ్ గఫూర్ గారిని ప్రభుత్వం, టోలుగేట్లు పన్ను వ్యతిరేక ప్రదర్శనా సందర్భంలో అరెస్టు చేసింది. పశ్చిమగోదావరిజిల్లా యువజనసంఘ అధ్యక్షులు కామ్రేడ్ ఎ సర్వేశ్వరరావుగారిని ఏ కారణంలేకుండానే అరెస్టుచేసి డిటెన్యూగా తీసుకు వెళ్లారు. పశ్చిమగోదావరి జిల్లా ప్రజానాట్యమండలి డైరక్టరు పి రంగనాయకులు గారిని, దళ సభ్యులైన మాణిక్యాలరావు గారినీ,మరి ఇంకొకరినీకూడా ప్రభుత్వం అరెస్టుచేసింది

— కె. పి. జి.

విజయ దశమి

శ్రీ తెన్నేటి సూరి

విల్లంబులు చేతబూని
వెడలిరండి! కదలిరండి!—
బాలవీర దళాలెల్ల
ఫౌజుదీరి, పదండోయ్... ॥వి॥

విజయ దశమి వచ్చిందని
విజయుడు తెగబడ్డాడట—
తెలంగాణా కురుభూములు
విప్లవాగ్ని వీచిందట!... ॥వి॥

తెలుగువాడి కురుభూములు
తెలంగాణా రణభూములు—
విజయ దశమి వచ్చిందట
అజేయులై నిలచారట... ॥వి॥

విజయ దశమి వచ్చిందని
విజయుడు తెగబడ్డాడట—
గాండీవ జ్యారావం
గగనాలే ఘూర్ణిల్లెను... ॥వి॥

విజయ దశమి వచ్చిందని
దేవదత్త మురిచిందట—
తెలంగాణా రణభూమిని
తెగినారట నరహంతలు... ॥వి॥

తెలుగువాడి కురుభూములు
తెలంగాణా రణభూములు—
పద్మవ్యూహాలు చీల్చి
అభిమన్యుడు రావాలిట... ॥వి

కెంపులైన కనుల్రేవల
కీర్తికాంత నిలిచిందట—
విల్లెత్తిన యభిమన్యుని
విజయలక్ష్మి వలచిందట... ॥వి॥

అభిమన్యుం డొచ్చాడని
అంపవృష్టి తెలిపిందట—
బాలవీరు డొచ్చాడని
పలికిందట రణరంగం... ॥వి॥

అభిమన్యుం డొచ్చాడని
హాడిలారట రజాకారులు—
తెలుగు బిడ్డ డొచ్చాడని
తెలిపిందట తెలంగాణా... ॥వి॥

కురుసైన్యం వ్రచ్చాడట
నరహంతలు చచ్చారట—
రజాకరుల మరణవార్త
రారాజుకు తెలిసిందట... ॥వి॥

రజాకరుల రక్తంలో
నవాబు మునిగేశాడట—
ద్వైపాయ హ్రదంలోన
దాగాడట రాజరాజు... ॥వి॥

'తుది సమరం ముగిసాను
తొందరగా రా రమ్మ'ని—
తొడ యదల్చి అరిచాడట
తెలంగాణా భీమబలుడు... ॥వి॥

విజయదశమి వచ్చిందని
విజయులు తెగబడ్డారట—
తెలంగాణా కురుభూముల
విప్లవాగ్ని వీచిందట!! ॥వి॥

విల్లంబులు చేతబూని
వెడలిరండి! కదలిరండి—
బాలవీర దళాలెల్ల
ఫౌజుదీరి, పదండోయి!! ...

8 వ పేజీ తరువాయి

"తెలంగాణా ప్రజానాయకుల్ని యూనియన్‌లో అరెస్టుచేసారు!"

"చేతురూమరి యూనియన్‌లోవుండి నైజాంమీద కుట్రపన్నుతున్నారు"

"కోయంబత్తూరులో కూటనల డైనాల్గు సెక్షన్. మనప్రభుత్వంలో కూడా?"

"అక్కడ అరాచకం రెచ్చగొట్టుకొంటే అణచివేయడానికి."

"పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టు పార్టీని నిషేధించారు."

"దేశమంతటా కమ్యూనిస్టునాయకుల అరెస్టులు."

"దేశద్రోహులకు తగినశాస్తి అయింది. అశోకమెహతా చెప్పినట్లు యిదేమీచాలదు. పూర్తిగా అణచెయ్యాలి"

"మన ఆంధ్రరాష్ట్రం గురించి మీ అభిప్రాయ మేమిటి?"

"మాట్లాడితే రాష్ట్రం నెహ్రూ మొన్న యేమనిచెప్పాడు? స్వరాష్ట్రాభిమానం మత దురభిమానంతో సమానమన్నాడు"

"కాంగ్రెస్ రాష్ట్రవిభజన కంగీకరించింది కదండీ అలాంటప్పుడది చెడ్డదెలాగయింది? అయితే ప్రజల ఆశలన్నీ నిరాశలేనా?"

"కాకపోతే యేమిట్రా, జీతా లెక్కువ చెయ్యమంటే చెయ్యరు అన్నమడిగితే సున్నం పెడతారు గట్టిగామాట్లాడితే జైలు."

"గతిలేక సమ్మెచేస్తే తుపాకి గురిపెడతారు"

"ప్రజానాయకుల్ని జైలులోక్రుక్కారు ప్రజావుద్యమాల నణచాలని ప్రయత్నిస్తున్నారు"

"కొరపాటి పట్టాభిరామయ్యవంటి ప్రజాసేవకుల్ని కాల్చమని ఆర్డర్లు!"

"ఆంధ్రరాష్ట్రమూలేదు, విశాలాంధ్రాలేదు. నైజాం నవాబుకు తోడౌతున్నారు,"

"కోటీశ్వర్లు అండచేరి పేదప్రజల నణచివేస్తున్నారు"

"ఇదేనా యేమిటి స్వతంత్రమంటే?"

"ఇదే వచ్చేసిన స్వాతంత్ర్యం!"

* * *

* * *

జెమినీ ★★★

చంద్రలేఖ

దర్శకుడు: వాసన్.

3 సం॥ కృషితో, 35 లక్షల ఖర్చుతో జెమినీ సృష్టి. 18000 అడుగులచిత్రం 'చంద్రలేఖ.' అయినా కథ చరిత్రాత్మకంగాని, పౌరాణికంగాని కాదు. 'అన్నదమ్ములు— రాజ్యకాంక్ష — స్త్రీకాంక్ష' ఇతివృత్తంతో సర్కసుదగ్గరనుంచి ఇరానీనృత్యందాకా వివిధ ఘటనలు పదుగుపేకలుగా తయారయిన చిత్రమిది. కొద్దిలో చెప్పాలంటే— నిర్మాణయుక్తముగా నిపుణతతో ఆడంబరంగా తీయబడిన వాడియా స్టంటుకథ. తదనుకూలంగానే నవనాగరికతా దుస్తులు, చరిత్రాత్మక వేషాలు, కొల్లేటి చాంతాడు ప్రేమ సంభాషణలు విరివిగా ఉన్నాయి.

ఛాయాగ్రహణం, శబ్దం ఇంతవరకూ యే దేశీయ చిత్రంలోనూ లేనంత నిర్దుష్టంగా ఉన్నాయి. యుద్ధరంగాలను జూపినభాగాలు పని నిపుణతవల్ల ఆ వాతావరణాన్ని బాగా సృష్టించాయి. ఛాయగ్రహణంలో 'వెలుగు—నీడలు' (లైట్ అండ్ షేడ్స్) విదేశీ చిత్రాలకు మన చిత్రాలు తీసిపోవు అని ఋజువు చేశాయి.

బాక్‌గ్రౌండు సంగీతం 18000 అడుగుల కథలోవున్న విసుగును పోగొట్టేందుకు ఉపయోగపడింది. పాటల బాణీలలో, వాయిద్యాల్లో చాలా క్రొత్తదనాలు ప్రవేశపెట్టబడి సంగీతదర్శకుడు రాజేశ్వరరావు ప్రత్యేకతను కనబర్చాయి. చిత్రసాంప్రదాయాలకు విరుద్ధమేమోనని తండ్రి చచ్చి యేడ్చే సమయాల్లో కూడ పాటలు పాడించారు.

డజన్లకొద్దీ పేరుగడించినవ్యక్తులే కాకుండా 500 యువతులు, 100 యువకులు పాల్గొన్నారు. 18000 అడుగులచిత్రంలోనూ, 9 వేల అడుగులు సర్కసు తినేసింది. ప్రధానపాత్రలలో 'విలన్' పాత్రధారి రంజన్ అనుకోదగ్గ నటన చూపించాడు. దక్షిణాది చిత్రజగతిలో 'రాళ్ళబండి' కాక ఇంకొక 'విలన్' ఉన్నాడని నిరూపించుకొన్నాడు. నాయిక చంద్రలేఖగా నటించిన రాజకుమారి సమర్థనీయంగా నటించినా, అనేక అసహజ చేష్టలతో పాత్ర పోషణ దెబ్బతింది. 500 యువతులనూ స్నిగ్ధ సౌందర్యం పేరిట క్లోజప్పులు తీసి అనవసర, అసభ్య వాతావరణాన్ని ఇంకా యెక్కువ చేయనందుకు అభివందనీయులు జెమినీవారు. నృత్యాలు దేనికది తీసుకుంటే అవీ బాగానే ఉన్నాయి. ఇంతవరకూ ఏ దేశీయచిత్రంలోనూ కనబడనటువంటి నృత్యంలో క్రమశిక్షణ, సమిష్టికృషి బాగా నిర్వర్తించబడింది. అయినా పంద గారెలు ఒకేసారి తినబోతే విసుగు, వెగటు కలుగుతుంది.

దర్శకుడు వాసన్ ప్రతి చిన్న విషయంలోనూ వహించినశ్రద్ధ బాగా వ్యక్తమయింది.

35 లక్షల ఖర్చుతో 3 సం॥ల వాసన్ కృషి దేశీయ చిత్రనిపుణతను చాటుతున్నదేగాని, దేశీయసంస్కృతిని ఏ మాత్రం ప్రతిబింబించలేకపోయింది.

—యస్. టి. ఆర్.

వెలుగోడు పట్టణ యువజన మహాసభ విశేషాలు

ఆంధ్ర యువజనోద్యమం ఉరకలు తీస్తూ ముందంజవేస్తోంది. రాజకీయంగా వెనుకబడిన ప్రాంతాల్లో సైతం యువజనులు నూతనోత్సాహంతో ఆంధ్ర యువజన ఫెడరేషన్ ఆధ్వర్యాన కార్యరంగంలో కురుకుతున్నారు. కర్నూలు జిల్లా వెలుగోడుపట్టణ యువజన మహాసభ ఇందుకు చక్కని ఉదాహరణ.

ఏప్రిల్ 9, 10, 11 తేదీలలో వెలుగోడు పట్టణ యువజనమహాసభ దిగ్విజయంగా జరిగింది. మహాసభకు ముందు 9, 10 తేదీలలో జరిగిన ఆటలపోటీలలో 130మంది యువకులు ఉత్సాహంతో పాల్గొన్నారు 2500 మంది ప్రజలు తమ బిడ్డల ఆటలపోటీల కార్యక్రమానికి హాజరై సహకరించారు.

11_వ తేదీన శ్రీ యం. ధర్మోజీరావు గారి అధ్యక్షతను జరిగిన ప్రతినిధుల సభలో నిర్మాణయుతమైన చర్చలు జరిగాయి. చర్చల అనంతరం ప్రతినిధులీ తీర్మానాల నంగీకరించారు.

గాంధీజీహత్యకు సంతాపం తెల్పియజేశారు. ఆగ్నేయాసియా యువజన మహాసభా సందర్భములో గూండాచర్యలకు బలియైన వీరులకు జోహారులిచ్చారు. తెలంగాణా పోరాటంలో ప్రాణాలొడ్డిన వీరులకు జోహారులిస్తూ వారి ఆశయమైన విశాలాంధ్రస్థాపనకు వారి అడుగుజాడల్లోపనిజేసి సాధిస్తామని శపథంబూనారు.

మరొక తీర్మానంలో—కాంగ్రెసు ప్రభుత్వం 'ప్రజాశాంతి రక్షణచట్టం' 'అశాంతి మాపక బిల్లు'ల పేరుతో జరుపుతున్న నిర్బంధ పరిపాలనను తీవ్రంగా ఖండించారు. వెంటనే ఆ ప్రజావ్యతిరేక చట్టాలను రద్దుచేసి అరెస్టయిన వారినందరిని విడుదల చేయాలని తీర్మానించారు.

11వ తేదీ రాత్రి 8గంటలకుజరిగినబహిరంగ సభకాజిల్లా రైతునాయకులు గొబ్బూరి కృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు. జిల్లా యువజన సంఘ ఆర్గనైజరు గఫూర్‌గారు యువక పతాక నెగురవేశారు.

బ్రాడ్రేడ్స్ రాజమ్మగారిదళం బుర్రకథ చెప్పారు. తర్వాత అధ్యక్షులు పోటీలో పాల్గొన్నవారికి బహుమతులిచ్చారు.

మహాసభకు 1200 మంది ప్రజలు హాజరై దిగ్విజయం చేశారు.

2వ పేజీ తరువాయి.

కేసు పెట్టాను. ఆ జడ్జి వ్యక్తికి ఫైన్ వేశాడు. 'సోషలిస్ట్' అని ఒక మనిషిని పిలవటం తప్పు కింద లెక్క కట్టాడాయన. ఆ జడ్జి నిఘంటువులో 'సోషలిస్ట్' అంటే ఒక అపూర్వ నిర్వచనం వుంది. ఆయన మాటల్లో చెప్పాలంటే "పరుల సొత్తును అపహరించేవాడు సోషలిస్టు"! నేనొక మెక్సికన్ యువతిని కలుసుకున్నాను. ఆవిడ అర్థిక శాస్త్రజ్ఞురాలుగా బ్రతుకుతోంది అమెరికాలో. ప్రపంచంలోని ప్రాచీనతమ నగరాల్లో బెర్లిన్ వొకటనీ, బెర్లిన్ యూనివర్సిటీ గోడలికి 'రాఫేల్' రంగులు పూశాడనీ నా చెవుల్లో వూదింది ఆవిడ. ఇంకోసారి వొక విలేఖరి నన్నేమడిగాడో చెబితే మీరు విస్తుపోతారు. "రష్యన్లు ఒక పట్టణాన్ని రెండుగా చెలామణి చెయ్యాలని అంతప్రయత్నం చేస్తారెందుకండీ! బుఖారెస్ట్‌కీ బుడాపెస్టుకీ తేడా యేముంది. పలకటంలో కాస్త తేడా వున్నంత మాత్రాన అవి రెండూ రెండు పట్టణాలంటం యేమంత భావ్యం"? అని ప్రశ్నించి, వ్యాఖ్యానం చేశాడు!

నేనమెరికాలో వుంటున్నప్పుడే యూరపంతా గాలించి స్వస్థానాన్ని చేరుకున్న వాళ్లని కొంతమందిని కలుసుకోవటం జరిగింది. ఇంకా యూరపంతా బి. సి. లో పడివుందనీ, అమెరికను యెలివేటర్లూ, మందుల షాపులూ పెరుకన్నా లేవనీ-ఇటలీని, ఫ్రాన్సునీ, చివరికి ఇంగ్లాండునీ గూడా దుయ్యబట్టారు వాళ్లు. అంతటితో ఆగలేదు వాళ్లు. జర్మనీ యూరపు కంతటికీ కిరీటం లాంటిదనీ, అక్కడి నాగరికత మహోన్నత శిఖరాగ్రాల నంటిందనీ సెలవిచ్చారు. స్టట్‌గార్ట్ లోనూ, మ్యూనిక్ లోనూ వాళ్లని అంతగా ఆకర్షించిన విషయాలేమిటి? సిగరెట్ లైటర్లూ, చక్కటి హోటళ్ల చిహ్నాలూ నట. వాళ్లకు నాగరికతకీ యంత్ర సామాగ్రికీ వ్యత్యాసం దురూహ్యం! సరే! ఇంక నాజీల పైశాచికత్వ మంటారా? నాజీలు పుట్టక పూర్వం నుంచీ నీగ్రోలను హింసించటంలోనూ, ఘెట్టో చట్టాలు ప్రవేశపెట్టటంలోనూ మొనగాళ్లు కాదూ వీళ్లు?

ఒక ప్రత్తి పరిశ్రమాధికారి యింట్లో రెండు మంచి 'వస్తువుల్ని' చూశాను నేను—ఒక చక్కటి రిసీవింగ్ సెట్టూ ఇంకొక యెలెక్ట్రిక్ ఫోనూ. కాని అఖామందు పచ్చిరాక్షసుడు. చదువు వదిలిపెట్టింతర్వాత యే పుస్తకం వంకా కన్నెత్తి జూడని మనిషి. నేనొక నీగ్రోతో కరస్పర్శ చేయటం చూచి అదిరిపడ్డాడు ఆ మారాజు. ఆయన లియో టాల్‌స్టాయ్ అంటే యేమిటన్నాడు నాతో. సోషలిజం అంటే అర్థం కాదు అతనికి. క్లుప్తీకరించాలంటే—ఆయన ప్రపంచంలో డాలర్లూ, బుర్రలేని హాస్యాలూ తప్పితే యింకేమీ వున్నట్టనిపించదు. "ప్రపంచ సంరక్షణ" కోసం అమెరికా సదుం కడుతోందని నాకాయన హామీయిచ్చాడు. నాక్స్‌విల్లేలో ఒక ఫాషన్‌బుల్ లాయరు నన్ను అతిథిగా ఆహ్వానించాడు. ఆయన యింట్లో చక్కటి కాక్‌టైలు కాబినెట్టొకటుంది. మాటల సందర్భంలో సాహిత్య చర్చ రావటం జరిగింది. నేను 'హెమింగ్‌వే' 'స్టెయిన్‌బెక్'ల 'కాల్డ్‌వెల్' పేర్లు చెబుతూంటే ఆయన కాశ్చర్యమేసింది. ఆ పేర్లు వినే లేదట ఆ లాయరు. ఈ పెద్దమనిషి మెదడుకి మేత హాలీవుడ్ లో తయారైన చవకబారు సరుకు. "మనం యీ కమ్యూనిస్టుల్ని వూచకోతకోసి ప్రపంచానికొక సర్వభద్రతని సమకూర్చాలి" అంటూ పేపర్లలో చదువుతూ ఆ 'పెద్దమనిషి' చేసిన గర్జనయింకా నా చెవుల్లో గింగురుమంటోంది.

నిజమే! వాళ్లకీ మనకీ తూర్పు పడమర్లకున్నంత తేడా వుంది. ప్రతివ్యక్తీ సంపూర్ణంగా సమంగా వికసించాలని మనం కోరతాం. మన దగ్గరనున్న వాక్యూంక్లీనర్ల సంఖ్య తక్కువే కావచ్చు. ఐనా మనలో చాలామంది వాస్తవిక వ్యక్తులున్నారు. మన ప్రజ నిజమైన ప్రజ.

'యుద్ధమూ; శాంతీ' (war and peace) వ్రాయుట, బ్యూయిక్ డిజైన్ చేయుటమూ వొకటిగాదు. మనం మన సంస్కృతిని జాతి కంతటికీ అందించాం. జాతిపరం చేశాం. తన పాఠకుల్ని చూసుకొని సోవియట్ రచయిత గర్విస్తాడు. సోవియటు పాఠకులు చదివింది అర్థం చేసుకుంటారు; ఆలోచిస్తారు. మంచి పుస్తకం వాళ్ల హృదయాలలోనూ, బుర్రల్లోనూ స్థిరనివాసం యేర్పరచుకుంటుంది.

అమెరికాలో అట్లా కాదు. బెట్టీమాక్డొనాల్డ్ వ్రాసిన "గుడ్డూ; నేనూ" (The egg and I) అనే పుస్తకం విపరీతంగా అమ్ముడుపోయింది. ఎన్నో సాంపూలూ, కాక్‌టైలూ ఆ పేరు పెట్టుకొని చలామణీ అయ్యాయి. "గుడ్డూ; నేనూ" అనే పేరుతో అరవైయైదు నైట్ క్లబ్బులు తెరిచారు వాళ్లేక్ ఏస్టోరియాలో ఒక మనిషి ఒక కొత్త కోడిగుడ్డట్టు కనిపెట్టి, (గ్రంథకర్త) నామాన్ని దాని కంకితం చేశాడు. ఇవన్నీ జరిగిం తర్వాత— ఒక అమెరికన్ మాగజైన్ "ఆ పుస్తకంలో మీకు నచ్చిన విషయ మేమిటి?" అని ప్రజాభిప్రాయాన్ని కోరింది. పాపం! అప్పటికే ఆ పుస్తకంలో విషయ మేమిటో అందరూ మర్చిపోయారు. "ఆ పుస్తకం చాలా మనోరంజకంగా వుంది" అని కొంతమం దన్నారు. బహుమానాన్ని పొందిన సమాధానం ఏమిటో మీకు తెలుసా? "ప్రేమనుగురించీ, కోడిపిల్లల్ని గురించీ చెప్పిన హాస్యకథ!"

నిజమే వాళ్లకీ మనకీ తూర్పు పడమరల కున్నంత తేడా వుంది.

కాని మనం జాతీయవాదులం (నేషనలిస్ట్‌స్) కాదు. ఈ సందర్భంలో "ఫాడెయెవ్" చెప్పిన మాటలు గుర్తుకొస్తున్నాయి నాకు "మనం బోల్షివిక్‌లం. యీ ప్రపంచంలోకి అంతర్జాతీయ నినాదాన్ని పట్టుకుని దిగాం. అదే నినాదాన్ని వుజ్వలంగా ప్రకాశింపజేస్తూ మరింత ముందుకు పురోగమిస్తున్నాం. దేశభక్తి లికి మనం తలమానికలమని ధృవపరుస్తున్నాం. జాతుల స్వాతంత్ర్యాన్నీ, స్వయంనిర్ణయాన్నీ, గౌరవాన్నీ యినుమడింపజేసేది మనమే. ఆ యీ జాతుల సంస్కృతుల విలువల్ని గ్రహించగలిగింది మన మొక్కళ్ళమే" అన్నాడు ఫాడెయెవ్.

రెండు సంవత్సరాల క్రితం అల్బేనియా వెళ్లాన్నేను. అక్కడ గడిపిన ఆ కొద్దిరోజుల్నీ నేను చిరకాలం గుర్తుపెట్టుకుంటాను. గ్రామీయులూ నాగరికులూ, మా ప్రజలంటే చూపిన విశ్వాసాదర గౌరవాలు మరువరానివి. వాళ్లకు మేమంటే యెందుకూ అంత ప్రేమ? మేం వాళ్ల జీవితవిధానాన్ని గౌరవిస్తామనీ, వాళ్ల ఆశయాల్ని ప్రేమిస్తామనీ, వాళ్ల నవ్యసంస్కృతిని ఆదరిస్తామనీ వాళ్లందరికీ తెలుసు.

అమెరికను సామ్రాజ్యవాదులకీ వున్నారు అనుచరులు. మార్షల్ ప్లాను చదవక ముందే "చాలా బావుంది" అని చేతులెత్తుతారు యీ యంత్రాలు. ఐనా వాళ్ల హృదయాల్ని చీల్చి చూస్తే యేమూలనో అయినా యజమానులంటే యీ 'అనుచరుల'కున్న అనుమానమూ

మిగతా 11 వ పేజీ.

Edited by S. V. NARASAIAH — Printed & Published by N. V. Narayana from Navayuga office, Main Road, Kottapet, Guntur, and Printed at Abhyudaya Press, Bezwada.

అతిత్వరలో విడుదలకై వేచియుండుడు

